# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 252 | సోమవారం 25 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# ఆదాయ రాబడిపై సర్కార్ దృష్టి



- రవాణా, పర్యాటక, వినోద రంగాల అభివృద్ధి
- వైన్స్, బార్లు, పబ్‌లకు నో పర్మిషన్
- రాత్రి బజార్‌లకు అనుమతిచ్చే యోచన
- అర్ధరాత్రి కూడా ఫుడ్, షాపింగ్ చేసుకునే వీలు
- శిల్పారామం, చార్మినార్, గోల్కొండ ప్రాంతాలలో నైట్ బజార్లు

హైదరాబాద్

త్వరలోనే 24 గంటల పాటూ వాణిజ్య, వ్యాపార సముదాయాలు తెరిచి ఉంచే సదుపాయం అందుబాటులోకి రానుంది. నైట్ ఎకానమీపై కసరత్తు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రోజంతా వ్యాపార సంస్థలకు అనుమతిస్తే పన్నుల రూపంలో ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరడంతో పాటు ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయి. పర్యాటక, రవాణా రంగాలతో పాటు లాజిస్టిక్ విభాగం వృద్ధి చెందుతుంది. ఫుడ్ అండ్ బేవరేజెస్, వినోద రంగాలు వృద్ధి చెందుతాయి. ఇప్పటికే మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో వ్యాపార సంస్థలకు 24/7 విధానం అమలులో ఉంది. వాస్తవానికి నైట్ ఎకానమీ అనేది గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వ ఆలోచనే. ఈమేరకు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం%--%1988లోని కొన్ని సవరణలు చేస్తూ కార్మిక శాఖ గతేడాది ఏప్రిల్‌లో జీఓ సైతం జారీ చేసింది. రూ.10 వేలు -మిగతా3లో

# కవితకు బిగ్ షాక్



ఈడీ మరో సంచలన నిర్ణయం!
ఈడీ అధికారులు నిజామాబాద్‌పై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. కవిత ఆస్తులపై ఆరా
కవిత భర్త, బంధువులపై కూడా నిఘా పెట్టారు
వారికి సంబంధించిన ఆస్తుల వివరాలను సేకరిస్తున్నారు.

హైదరాబాద్

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత.. ఈడీ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. కాగా, ఈ కేసులో ఈడీ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే ఈడీ అధికారులు నిజామాబాద్‌పై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. కవిత ఆస్తులపై ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవితను ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలో కవిత భర్త, బంధువులపై కూడా నిఘా పెట్టారు. వారికి సంబంధించిన ఆస్తుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈడీ అధికారులు నిజామాబాద్‌కు వెళ్లనున్నట్టు సమాచారం. ఇక, కవిత ఆస్తుల వ్యవహారాలపై సెంట్రల్ -మిగతా3లో



## ఉగ్రవాది ఏ భాషలోనైనా ఉగ్రవాదే..

- ఉగ్రవాద రక్షణపై నిప్పులు చెరిగిన జైశంకర్
- విభిన్న వివరణల ఆధారంగా ఉగ్రవాదాన్ని క్షమించడం లేదా సమర్థించడం చేయకూడదు
- విభిన్న దృక్కోణాలు ఉండటం సహజమే
- దౌత్యం అంటే దాన్ని పరిష్కరించడానికి, ఒక రకమైన ఏకాభిప్రాయాన్ని చేరుకోవడానికి ఓ మార్గాన్ని కనుగొనడం

# సరికొత్త వ్యూహంతో జనంలో బీజేపీ

- తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లే లక్ష్యం..
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు
- బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- మెజార్టీ పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ
- తెలంగాణలో కూడా పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మంచి సానుకూల వాతావరణం ఉంది
- ప్రతి పోలింగ్ బూత్‌లో ముఖ్యమైన నాయకుడిని సమన్వయ కర్తగా నియమించుకోవాలి



హైదరాబాద్

అబ్ కీ బార్.. చార్ సౌ పార్.. అంటూ దేశవ్యాప్తంగా నినదిస్తున్న భారతీయ జనతా పార్టీ.. తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమైంది. ఎంపీ అభ్యర్థులతో ఎన్నికల ప్రచార వ్యూహాలపై కమలనాథులు హైదరాబాద్‌లో కీలక సమావేశం నిర్వహించారు. ఒక్కొక్కరితో విడివిడిగా రివ్యూ చేసి ఆయా స్థానాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ నేతలు సునీల్ బన్సల్ చంద్రశేఖర్, బండి సంజయ్, లక్ష్మణ్, మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో మెజార్టీ -మిగతా3లో

## రూ.2.71 కోట్లు టోకరా

- మ్యాట్రిమోనీలో పరిచయమైన మహిళకు రూ.2.71 కోట్లకు టోకరా వేసిన ఘరానా మోసగాడు
- అమెరికా తీసుకెళతానని మహిళను మోసగించిన వైనం
- పార్ట్నర్ వీసా కోసం సిబిల్ స్కోరు 850 ఉండాలని నమ్మబలికిన మోసగాడు
- తమ కంపెనీ ద్వారా లోన్ ఇప్పిస్తానని మాయమాటలు

# ఆనందకేళి హోలీ

సహజ రంగులే మేలు.. అంబరాన్నంటనున్న సంబరాలు

-3లో



# ఉగ్రవాది ఏ భాషలోనైనా ఉగ్రవాదే..

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆదివారం ఉగ్రవాదంపై ఓ సంచలన ప్రకటన చేశారు. ఏ భాషలో అయినా.. ఉగ్రవాది ఉగ్రవాదేనని అన్నారు. విభిన్న వివరణల ఆధారంగా ఉగ్రవాదాన్ని క్షమించడం లేదా సమర్థించడం చేయకూడదని సూచించారు. సింగపూర్‌లోని భారతీయ కమ్యూనిటీ సభ్యులతో ఇంటరాక్షన్ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ అధికారులు తమ ప్రపంచ ప్రత్యర్థులతో సున్నితమైన, భాషాపరంగా విభిన్న అంశాలపై ఎలా సంప్రదిస్తారనే ప్రశ్న ఎదురవ్వగా.. దౌత్యంలో వివిధ దేశాలు తమ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు కొన్నిసార్లు తమ భాష లేదా భావనలను చర్చలోకి తీసుకొస్తాయని చెప్పారు.
విభిన్న దృక్కోణాలు ఉండటం సహజమేనని.. దౌత్యం అంటే దాన్ని పరిష్కరించడానికి, ఒక రకమైన ఏకాభిప్రాయాన్ని చేరుకోవడానికి ఓ మార్గాన్ని కనుగొనడమని జైశంకర్ వివరణ ఇచ్చారు. అయితే.. అప్పుడప్పుడు స్పష్టత, గందరగోళం లేనప్పుడు కూడా కొన్ని సమస్యలు ఉంటాయని తెలిపారు. ఇందుకు ఉగ్రవాదాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ఏ భాషలోనైనా ఉగ్రవాది ఉగ్రవాదేనని.. విభిన్న భాషల్లో వివరణ ఇస్తున్నంత మాత్రాన దాన్ని సమర్థించకూడదని అన్నారు. రెండు దేశాలు వాస్తవానికి భిన్నంగా దృక్కోణాలు కలిగి ఉన్నప్పుడు.. ఇటువంటి సమస్యలు ఉండొచ్చని చెప్పారు. అలాంటప్పుడు వ్యత్యాసాన్ని గుర్తించి.. దానిని ఎలా



ఎదుర్కోవాలనే మార్గాన్ని గుర్తించగలగాలని సలహా ఇచ్చారు. ఇదే సమయంలో.. సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్‌ని స్థాపించి, 'ఢిల్లీ చలో'కు పిలుపునిచ్చిన స్వాతంత్ర్య పోరాట కాలం నాటి భారత్, సింగపూర్ సంబంధాలను కూడా జైశంకర్ ప్రస్తావించారు. నేతాజీ మన భారత్ మొత్తానికి కనిపించే స్ఫూర్తిగా మిగిలిపోయారన్నారు. భారత్ ప్రపంచీకరణ చెందడంతో.. లుక్ ఈస్ట్ విధానంతో ప్రారంభమైన రెండు దేశాల మధ్య సంబంధాలు యాక్ట్ ఈస్ట్ విధానంతో ముందుకు సాగింది.. ఇప్పుడు భారత్ ఇండో–పసిఫిక్‌లో పాలుపంచుకుందని అన్నారు. భారతదేశం ఎంత గ్లోబలైజ్ అవుతోందో.. అందులోని ప్రతి అంశంలో సింగపూర్‌తో సంబంధాల తీవ్రత, నాణ్యతలో ప్రతిబింబిస్తుందని నొక్కి చెప్పారు.
భారతదేశం ప్రపంచ మిత్రుడంటూ హైలెట్ చేసిన జైశంకర్.. భారత్ ఎప్పుడూ ఒత్తిడికి గురవ్వదని, తన మనసులోని మాటని ఉన్నది ఉన్నట్టుగా వ్యక్తపరుస్తుందని తెలిపారు. ఒకవేళ ఏదైనా ఓ విషయాన్ని ఎంపిక చేసుకోవాల్సి వస్తే.. భారత పౌరుల సంక్షేమాన్ని ఎంచుకుంటామని చెప్పారు. కాబట్టి.. మరింత సామర్థ్యం, బలమైన దేశంగా తీర్చిదిద్దాలన్నది తమ ఆలోచన అని.. కఠినమైన పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి కూడా సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఎక్కువ మంది భారతీయులు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు కాబట్టి.. వారికి భద్రత కల్పించడం, క్లిష్ట పరిస్థితుల్లో వారిని ఇంటికి తీసుకురావడం తమ బాధ్యత అని చెప్పారు.
సమర్థవంతమైన, దౌత్యపరమైన, సంస్కరించబడిన, రక్షిత, ఇలా అనేక విధాలుగా తమది వినూత్న భారతదేశమని నొక్కి చెప్పిన జైశంకర్.. చంద్రయాన్ ల్యాండింగ్ ద్వారా పొందిన ప్రపంచ గౌరవాన్ని ఎత్తిచూపారు. కోవిడ్ –19 సమయంలో సుమారు 100 దేశాలకు వ్యాక్సిన్‌లను సరఫరా చేశామని చెప్తూ.. ప్రపంచానికి భారత్ ఒక మంచి స్నేహితుడి లాంటి దేశమని అభివర్ణించారు. కష్ట సమయాల్లో ఆదుకోవడానికి తాము ముందుకొస్తామని చెప్తూ.. శ్రీలంక ఆర్థిక సంక్షోభం సమయంలో ఆ దేశానికి భారత్ 4.5 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ఇచ్చిందని గుర్తు చేశారు.

## రూ.2.71 కోట్లు టోకరా



మ్యాట్రిమోనీలో తప్పుడు వివరాలు నమోదు చేసి మహిళలకు టోకరా వేసిన ఉదంతాలు గతంలో చాలా జరిగాయి. అవతలి వ్యక్తి ఎవరో నిర్ధారించుకోలేక, ప్రొఫైల్‌లో కనిపించే వివరాలే నిజమని నమ్మిన అనేకమంది మహిళలు పలు విధాలా నష్టపోయిన ఘటనలు ఉన్నాయి. తాజాగా, హైదరాబాదులో ఇలాంటిదే ఓ ఘటన జరిగింది. మ్యాట్రిమోనీలో పరిచయమైన మహిళకు ఓ ఘరానా మోసగాడు రూ. 2.71 కోట్ల మేర టోకరా వేశాడు. అతడి పేరు శ్రీబాలవంశీకృష్ణ. మహిళతో పరిచయం పెంచుకుని అమెరికా తీసుకెళతానని మోసం చేశాడు. యూఎస్ పార్ట నర్ వీసా కోసం సిబిల్ స్కోరు 850 ఉండాలని నమ్మబలికాడు. తమ కంపెనీ నుంచి లోన్ ఇప్పిస్తానని మహిళకు మాయమాటలు చెప్పి, ఆమె నుంచి పెద్ద మొత్తంలో డబ్బు కాజేశాడు. ఆ తర్వాత అతడి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆ మహిళ తాను మోసపోయానని గుర్తించి లబోదిబోమంది. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ఆరంభించారు.

## సింగిల్‌గా పోటీ.. ఫస్ట్ లిస్ట్ ప్రకటించిన మాయావతి

బహుజన్ సమాజ్ పార్టీ (%దీృూ%) ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాలకు గాను తొలివిడతలో 16 స్థానాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. పొత్తు పుకార్లను కొట్టిపారేస్తూ బీఎస్పీ అధినేత్రి మాయావతి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాము స్వతంత్రంగానే పోటీ చేయాలని నిర్ణయించారు. బీఎస్పీ తొలి విడత జాబితాలో ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజ్నూర్, నగీనా, మురాదాబాద్, రాంపూర్, సంభాల్, అమ్రోహా, మీరట్, బాగ్‌పట్ స్థానాలతో సహా 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ రాష్ట్రంలో మొత్తం 80 లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. సహరాన్‌పూర్ నుంచి మాజిద్ అలీ, కైరానా నుంచి శ్రీపాల్ సింగ్, ముజఫర్‌నగర్ నుంచి దారా సింగ్ ప్రజాపతి, బిజ్నోర్ నుంచి విజయేంద్ర సింగ్, నాగినా (ఎస్సీ స్థానం) నుంచి సురేంద్ర పాల్ సింగ్, మొరాదాబాద్ నుంచి మహ్మద్ ఇర్ఫాన్ సైఫీలను బరిలోకి దించింది. ఇక రాంపూర్ నుంచి జీషాన్ ఖాన్, సంభాల్ నుంచి షౌలత్ అలీ, అమ్రోహా నుంచి మొజాహిద్ హుస్సేన్, మీరట్ నుంచి దేవవ్రత్ త్యాగి, బాగ్‌పత్ నుంచి ప్రవీణ్ బన్సాల్‌లకు బీఎస్పీ టికెట్ ఇచ్చింది. గౌతమ్ బుద్ధ నగర్ నుంచి రాజేంద్ర సింగ్ సోలంకి, బులంద్‌షహర్ (ఎస్సీ స్థానం) నుంచి గిరీష్ చంద్ర జాతవ్, అయోన్లా నుంచి అబిద్ అలీ, పిలిభిత్ నుంచి అనిస్ అహ్మద్ ఖాన్ అలియాస్ ఫూల్ బాబు, షాజహాన్‌పూర్ (ఎస్సీ) నుంచి దోదరం వర్మ బరిలోకి దిగనున్నారు.

# బీజేపీలో చేరిన స్టీల్ టైకూన్.. గంటల్లోనే టికెట్!




పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ మాజీ ఎంపీ నవీన్ జిందాల్ ఆదివారం భారతీయ జనతా పార్టీ (%దీజ్రీ%)లో చేరారు. అలా చేరారో లేదో కొన్ని గంటల వ్యవధిలోనే ఆయనకు బీజేపీ టికెట్ ప్రకటించింది. హర్యానాలోని కురుక్షేత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి రంగంలోకి దించింది. అంతకుముందు రోజు నవీన్ జిందాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ఎక్స్'లో తన నిర్ణయాన్ని ప్రకటించారు. 'నేను పదేళ్లు కురుక్షేత్ర నుంచి ఎంపీగా పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం వహించాను. కాంగ్రెస్ నాయకత్వానికి, అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి నేడు రాజీనామా చేస్తున్నాను' అన్నారు. కాంగ్రెస్ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికైన నవీన్ జిందాల్ న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీలో చేరారు. పార్టీతో జిందాల్ అనుబంధం దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించే ప్రభుత్వ ఎజెండాను ముందుకు తీసుకువెళుతుందన్నారు. దేశంలోని ప్రముఖ జిందాల్ స్టీల్ %డ% పవర్ గ్రూప్‌నకు నవీన్ జిందాల్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి వ్యవస్థాపక ఛాన్సలర్‌గా కూడా ఉన్నారు. పోలో, స్కీట్ షూటింగ్ వంటి క్రీడల్లో జాతీయ గుర్తింపును సాధించారు. శాస్త్రీయ కూచిపూడి కళాకారిణి షల్లు జిందాల్‌ని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. నవీన్ జిందాల్ 2004 నుంచి 2014 వరకు కురుక్షేత్ర లోక్‌సభ నియోజకవర్గానికి పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. 2014 జాతీయ ఎన్నికల్లో బీజేపీకి చెందిన రాజ్ కుమార్ సైనీపై ఓటమిని ఎదుర్కొన్నారు. తదనంతరం 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు.

# వారసత్వ వ్యాఖ్యలపై బీజేపీకి ఉదయనిధి కౌంటర్

**చెన్నై:** తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ బీజేపీ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. బీజేపీ చేసిన వారసత్వ, కుటుంబ రాజకీయలకు సంబంధించిన వ్యాఖ్యలపై ఉదయనిధి ఆదివారం స్పందిస్తూ ఎదురుదాడి చేశారు. 'బీజేపీ వాళ్లు విమర్శించినట్లు.. డీఎంకే పార్టీ కుటుంబ వారసత్వ పార్టీనే. నేను కూడా అంగీకరిస్తాను. అయితే తమిళనాడు ప్రజలు మొత్తం కరుణానిధి కుటుంబం' అని మంత్రి ఉదయనిధి అన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెన్నై ర్యాలీలో పాల్గొని ఎంకే స్టాలిన్ డీఎంకే పార్టీ వారసత్వం కుటంబ పార్టీ అని విమర్శలు చేశారు. కుటుంబ పార్టీలు కేవలం తమ భవిష్యత్తు మాత్రమే చూసుకుంటాయని అన్నారు. కానీ, నేను దేశంలో ప్రతి ఒక్కరి భవిష్యత్తు కోసం కృషి చేస్తానని మోదీ తెలిపారు. డీఎంకే, కాంగ్రెస్ పార్టీలకు మొదట ప్రాధాన్యం కుటుంబం.. తర్వాతే దేశం అని అన్నారు. అదే విధంగా ఇండియా కూటమి మొత్తం ఇదే విధానాన్ని పెంచి పోషిస్తోందని విమర్శలు చేశారు. ఇక.. తమిళనాడు మొత్తం 39 లోక్‌సభ



స్థానాలు ఉన్నాయి. 2019లో డీఎంకే నేతృత్వంలోని కూటమి మొత్తం 38 స్థానాల్లో విజయం సాధించింది. డీఎంకే సొంతంగా 23 స్థానాల్లో గెలుపొంది.. 33.2 శాతం ఓట్ షేర్‌ను సంపాధించుకుంది. రాబోయే లోక్ సభ ఎ?న్నికల్లో మొదటి విడతలోనే ఏప్రిల్ 19న తమిళనాడులో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఐఐటీ విద్యార్థి ఉగ్రవాద గ్రూపులో.. దేశవ్యాప్తంగా భారీ విధ్వంసానికి కుట్ర!

గౌహతి: ఐఐటీలో లచదువుతున్న ఓ విద్యార్థి ఐసిస్ ఉగ్రవాద గ్రూపులో చేరి దేశ వ్యాప్తంగా భారీ విధ్వంసానికి కుట్ర పన్నాడనే విషయం సంచలనం సృష్టిస్తోంది. ఎట్టకేలకు అతన్ని పట్టుకుని పోలీసులు విచారిస్తున్నారు. అసోంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఐటీ గౌహతికి చెందిన విద్యార్థి బయోటెక్నాలజీలో చదువుతున్నాడు. ఇటీవల అతను అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. అంతకుముందు సోషల్ మీడియా అకౌంట్లలో తాను ఉగ్రవాద సంస్థలో చేరాలనుకుంటున్నట్లు పోస్ట్ చేశాడు. అయితే అదృశ్యమైన విద్యార్థిని హాజోలో పట్టుకుని విచారిస్తున్నారు. విద్యార్థి తన ఈమెయిల్‌లో ఐసిస్‌లో చేరాలనుకుంటున్నట్లు పోస్ట్ చేశాడని పోలీసులు తెలిపారు. అతన్ని పట్టుకుని ఎస్టీఎఫ్ కార్యాలయానికి తీసుకువచ్చారు. అతని నుంచి కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నా మన్నారు. అంతకుముందు మార్చి 20న ఐసిస్ ఇండియా హెడ్ హరీస్ ఫరూఖీ అలియాస్ హరీష్ అజ్మల్ ఫరూఖీ అతని సహచరులలో ఒకరైన అనురాగ్ సింగ్ అలియాస్ రెహాన్‌ను అస్సాంలోని ధుబ్రిలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఐఐటీ విద్యార్థి అదే ప్రాంతంలో దొరకడం అనుమానాలకు తావిస్తోంది. విద్యార్థి హాస్టల్ గదిలో ఐసిస్ మాదిరిగానే నల్లజెండా ఒకటి లభ్యమైందని పోలీసులు వివరించారు. అతను టెర్రరిస్టులతో కలిసి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఐఈడీ బాంబులతో విధ్వంసానికి ప్రణాళికలు రచించినట్లు పోలీసులు చెప్పారు. ఐసిస్ అనేది అమెరికా, యూకే, ఈయూ, భారత్ తదితర దేశాలు నిషేధించిన ఉగ్రవాద సంస్థ.




## చంద్రగ్రహణం ఉందా, లేదా?...

చంద్రగ్రహహణం అంటూ ప్రచారం
ఖండించిన రంగరాజన్
యూట్యూబ్ చానల్స్ వాళ్లు సంయమనం పాటించాలని సూచన
భక్తులకు లేనిపోని భయాలు సృష్టించవద్దని హితవు



మార్చి 25 చంద్రగ్రహణం అంటూ జరుగుతున్న ప్రచారంపై చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి సీఎస్ రంగరాజన్ స్పందించారు. చిలుకూరు ఆలయానికి వస్తున్న భక్తులు ఈ ఉదయం నుంచి చంద్రగ్రహణం గురించే మాట్లాడుతున్నారని తెలిపారు. 100 మంది భక్తుల్లో 50 మంది "రేపు చంద్రగ్రహణం ఉందట కదా పంతులు గారూ, రేపు మేం ఎలాంటి నియమాలు పాటించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి" అని అడుగుతున్నారని వెల్లడించారు. భక్తులందరికీ ఒకటే చెబుతున్నా... రేపు మనకు చంద్ర గ్రహణం లేదు అని రంగరాజన్ స్పష్టం చేశారు. దీని వల్ల మనం భయపడాల్సిందేమీ లేదని, రేపు చంద్రగ్రహణం అమెరికా, ఆఫ్రికా దేశాల్లో కనిపిస్తుందని వివరించారు. అది కూడా ఉదయం తొమ్మిదిన్నర గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది, ఆ సమయంలో మనకు చంద్రుడు కనిపిస్తాడా? ఏం ప్రశ్నలండీ ఇవి? అని అన్నారు. "హెూలీ రోజున గ్రహణం పడుతుంది కదా... ఏవైనా ఇబ్బందులు వస్తాయా? గర్భిణీ స్త్రీలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి? రేపు ఆలయం మూసివేస్తారా? అంటూ ప్రశ్నలు అడుగుతున్నారు. ఇవన్నీ విన్నప్పుడు ఎవరు ఇలాంటి అపోహలు సృష్టిస్తారని ఆశ్చర్యం కలుగుతుంది. యూట్యూబ్ చానల్స్ వాళ్లు సంయమనం పాటించాలి. ఉన్న భయాలతోనే భక్తులు వస్తున్నారు... దయచేసి కొత్త కొత్త భయాలు సృష్టించకండి. ఏవైనా గ్రహణాలు సంభవించేట్టయితే పదిహేను రోజుల ముందు నుంచే మేం ప్రకటనలు చేస్తుంటాం. ఫలానా రోజు గ్రహణం వస్తుంది... ఆ రోజు దేవాలయం మూసివేస్తాం... ఆలయ మూసివేత సమయాలు ఇలా ఉంటాయి అని మేం ప్రకటిస్తుంటాం. మరొక్కసారి చెబుతున్నా... రేపు మనకు చంద్ర గ్రహణం లేదు కాక లేదు... భక్తులందరూ సంతోషంగా హెూలీ పండుగ జరుపుకోండి" అని రంగరాజన్ ఓ వీడియోలో వివరించారు.

## అవినీతికి ముఖం ఉందంటే అది కేజ్రీవాల్ - వీరేంద్ర సచ్‌దేవా




లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఢిల్లీ ముఖ్యమంత్రి 'అరవింద్ కేజ్రీవాల్' అరెస్ట్ అయ్యారు. ఆయన అరెస్ట్ అయిన తరువాత తన పదవికి రాజీనామా చేయాలనీ బీజేపీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. కేజ్రీవాల్ దిష్టిబొమ్మలను కూడా హెూలిక దహనం మాదిరిగా దగ్ధం చేశారు. హెూలీ అనేది చెడుపై మంచి గెలిచే పండుగ. అవినీతి హెూలికా దహనం చేశాం. ఢిల్లీలో అవినీతికి ఒక ముఖం ఉందంటే అది ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. ప్రతి ఒక్కరూ కేజ్రీవాల్ రహిత ప్రభుత్వం, అవినీతి రహిత ప్రభుత్వం కావాలని కోరుకోవాలని బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ దేశం గురించి పట్టించుకోలేదు. అతను తన కుటుంబాన్ని, జేబును మాత్రమే చూసుకున్నాడు. అందుకే అతన్ని అరెస్ట్ చేశారు. అతని మంత్రులు జైలులో ఉన్నారు అని వీరేంద్ర సచ్‌దేవా వ్యాఖ్యానించారు. అయితే కేజ్రీవాల్ ఇటీవల పంపిన సందేశంలో సమాజం కోసం పని చేయడం ఆపకండి, కొనసాగించండి. బీజేపీకి చెందిన వారిని కూడా ద్వేషించవచవద్దని సూచించారు. భారతదేశంలో మాత్రమే కాకుండా వెలుపల కూడా దేశాన్ని బలహీనపరిచే శక్తులు ఉన్నాయి. నేను త్వరగా జైలు నుంచి బయటకు వచ్చి, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

## మీకు మేమున్నాం.. మాస్కో ఉగ్రదాడిపై రష్యాకు భారత్ భరోసా..

**రష్యా** రాజధాని మాస్కోలో జరిగిన ఉగ్రదాడిని భారత్ ఖండించింది. 133 మందిని బలిగొన్న మారణకాండను తీవ్రంగా పరిగణించింది. రష్యా ( %=బంంఖు% ) ప్రజలకు, ప్రభుత్వానికి భారతదేశం బాసటగా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. క్రోకస్ సిటీ హాల్‌లోని కిక్కిరిసిన ఆడిటోరియంపై శుక్రవారం రాత్రి ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిలో 133 మంది మృత్యువాత పడటమే కాకుండా 140 మందికి పైగా గాయాలయ్యాయి. ఈ దారుణ ఘటనపై ఇండియా స్పందించింది. "మాస్కోలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధిత కుటుంబాల కోసం ప్రార్థనలు చేస్తున్నాం. ఈ కష్ట సమయంలో రష్యా ప్రభుత్వానికి, ప్రజలకు భారతదేశం భరోసాగా నిలుస్తుంది" అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. న్యూదిల్లీలో రష్యా దౌత్యకార్యాలయం గేటు వద్ద పూలమాలలు వేసి మృతులకు నివాళులర్పించారు. దాడి జరిగిన తర్వాత నలుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశామని, వారందరూ ఇతర దేశాలకు చెందిన వారని రష్యా అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. మరోవైపు.. ఈ దాడిని అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ), నాటోలు సైతం ఖండించాయి. తాము అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నామని అమెరికా తెలిపింది. ఇస్లామిక్ స్టేట్ మీడియా విభాగం అమాక్ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌లో పోస్ట్ చేసిన సందేశాలలో నలుగురు ఈ దాడికి పాల్పడ్డారని పేర్కొంది. ముసుగులు ధరించి దాడికి పాల్పడినట్లు చూపుతున్న ఒక ఫొటోను పోస్ట్ చేసింది.

## అమేథీ, రాయ్‌బరేలీ కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించేది ఎప్పుడంటే?



హెూలీ తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీతో సహా మిగిలిన లోక్‌సభ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ యూనిట్ చీఫ్ 'అజయ్ రాయ్' పేర్కొన్నారు. రాహుల్ గాంధీని అమేథీ నుంచి, ప్రియాంక గాంధీని రాయ్‌బరేలీ నుంచి పోటీకి దింపాలని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. కాంగ్రెస్ వెల్లడించిన లోక్‌సభ అభ్యర్థుల జాబితాలో అమేథీ, రాయ్‌బరేలీ స్థానాలకు అభ్యర్థుల పేర్లు లేవు. ఈ రెండు స్థానాలు ఒకప్పుడు నెహ్రూ–గాంధీ కుటుంబాల కంచుకోటలు. అయితే బీజేపీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీని అమేథీ నుంచి పోటీకి దింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి ఆమె రాహుల్ గాంధీపై విజయం సాధించారు . 2004 రాయ్‌బరేలీ నుంచి రాయ్‌బరేలీ ఎంపీగా పోటీ చేసింది. ఆ తరువాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రకటించారు. ఈ ప్రకటన తరువాత ఈ స్థానంలో ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ పోటీ చేస్తారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఆ నియోజక వర్గంలో ఆమె పోస్టర్లు కూడా దర్శనమిచ్చాయి. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. అమేథీ, రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలనేది పార్టీ నాయకులు, కార్యకర్తల కోరిక అని అజయ్ రాయ్ అన్నారు. ఈ విషయం మీద పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోదీపై రాయ్‌కి వారణాసి నుంచి టికెట్ ఇచ్చారు.

# ఆనంద కేళి.. హెూలీ

**బెజ్జూరు :** హెూలీ అంటే చాలు పిల్లలు, పెద్దలు ఎగిరి గంతేస్తారు. రంగులతో ఆడుకోవడం అంటే అందరికీ సరదానే. రంగులను ఒకరికి ఒకరు పూసుకో వడం, రంగునీళ్లు చల్లుకుంటూ ఆడుకోవడం, డీజే పాట లకు నృత్యాలు చేస్తుండటం ప్రతీ ఒక్కరికి సరదా. పండగ వేళ రంగులను వ్యాపారులు విక్రయిస్తున్నారు. పిల్లల ఆనందాలను కాదనలేక తల్లిదండ్రులు పలురకాల రంగు లను కొనిస్తారు. ఇందులో ప్రమాదకర రసాయనాలు న్నాయన్న విషయాన్ని గమనించాల్సి ఉంది. సహజ రంగులను హెూలీ పంబరాల్లో వాడటం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఉత్తర భారతంలో చాలాచోట్ల సహజ రంగులను ఎక్కువగా వాడుతుంటారు. పూలు, ఆకులు, పండ్లతో రంగులను తయారుచేసే ఓపిక, తీరిక లేని నేటి ఆదునిక కాలంలో రసాయన రంగులను విరివిగా ఉపయో గిస్తున్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లో మార్వాడీలు ఎక్కువగా ఉన్నారు. వారంతా ఈ పండుగను ఇష్టంగా జరుపుతారు. దేవుళ్లకు పూజలు చేసి రంగులు చల్లుకుంటారు. కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తారు. పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల డీజేలు పెట్టి రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేయడం పరిపాటిగా వస్తోంది.

**ఇలా చేద్దాం..**

చర్మానికి రంగులు పట్టుకోకుండా ఆవాల నూనె కాని, పెట్రోలియం జెల్లీని కానీ బాగా పట్టించాలి. కళ్లలో రంగులు పడకుండా కంటి అద్దాలను వాడాలి. పొడవాటి చేతులు ఉన్న దుస్తులు ధరించాలి. మొటిమలు ఉన్నవారు రంగులు ముఖంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే ఈ సమస్య మరింత ఎక్కువై ఇబ్బంది పెడు తుంది. హెూలీ ఆడిన వెంటనే చేతులను శుభ్రంగా కడు క్కోవాలి. లేకుంటే చేతివేళ్లు, గోర్ల నుంచి రంగులు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంది.

**ఇతరులకు ఇబ్బంది కలగకుండా..**

మన ఆనందం ఇంకొకరికి ఆవేదన కలిగించకూడదు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో యువకులు బైకులపై దూసు కొచ్చి పాదచారులు, వాహనదారులపై రంగులు చల్లుతున్నారు. దీనివల్ల ఖరీదైన వస్త్రాలు కరాబు కావ డంతో అనేక మంది ఆవేదన చెందుతున్నారు. స్నేహితులు, తెలిసినవాళ్లపై రంగులు చల్లితే ఎవ్వరూ తప్పుపట్టరు. కానీ రోడ్లపై రంగులతో విన్యాసాలు చేయకుండా నిరోధించాలి. పోలీసులు యువతలో అవగాహన కల్పించాల్సి ఉంది. అదే విధంగా ఈనెల 25న హెూలీరోజున పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

**రసాయన రంగులతో ప్రమాదం..**

రంగుల్లో పాదరసం, సిలికా, మైకా, సీసం వంటి పలు రకాల రసాయనాలు ఉంటాయి. ఇవి చర్మానికి, కళ్లకు, శ్వాససంబంధ సమస్యలకు కారణం అవుతాయి. వాటర్ గన్, వాటర్ బెలూన్‌లతో హెూలీ ఆడటం వల్ల చెవిలోకి రంగునీరు వెళ్లి దురద, చెవినొప్పి కలుగుతుంది. చెవిపొర దెబ్బతిని చెవిపోటు కలుగుతుంది. పొడిరంగులను చల్లినప్పుడు అవి గాలిలో కలిసిపోయి నోటిలోకి, శ్వాసనాళా ల్లోకి పోయి శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. మనం గాలి పీల్చినప్పుడు ఈ రంగులు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి అక్కడే ఉండిపోయి దీర్ఘకాల సమస్యలను కలిగిస్తాయి. ఆస్తమా, ఎలర్జీ కలుగుతుంది. సింథటిక్ రంగులను వాడటం వల్ల జలుబు, అలర్జీ కలుగుతాయి. దురద, మంట, నొప్పి కలుగుతుంటాయి. కళ్లల్లోకి రంగులు పడి నప్పుడు కళ్లమంట, దురద పెరుగుతుంది. కళ్లు ఎర్రగా మారుతాయి. గాఢమైన రంగులు పడినప్పుడు కంటిపొరలు దెబ్బతిని చూపు మందగించే అవకాశం ఉంది. రంగులు నోట్లోకి వెళితే వాంతులు, విరోచనాలు అవుతాయి. రసాయనాలు చర్మం గుండా శరీరంలోకి చేరుతాయి. దీంతో వికారం, వాంతులు, కడుపునొప్పి కలుగుతాయి.

**రంగులు ఇలా..**

పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో రకరకాల రంగు లను తయారు చేసుకొని హెూలీ ఆడుకోవచ్చు. వీటితో ఎలాంటి హానీ జరగదు. దానిమ్మ, టమాటలతో ఎరుపు. మోదుగపూలు, క్యారట్‌తో ఆరెంజ్ రంగు, బీట్‌రూట్‌తో ఊదారంగు, పాలకూర, కొత్తిమీరతో ఆకుపచ్చ రంగు, సహజసిద్ధ పసుపు, కుంకుమలతో ఆయా రంగులు, బంతి, చామంతి పువ్వుల రంగును బట్టి ఆయా రంగులను సిద్ధం చేసుకోవచ్చు. వీటిని మరగబెట్టడం వల్ల మరింత గాఢత్వం సంతరించుకుంటాయి.

# అఫిడవిట్‌పై మళ్లీ చర్చ..

**గతంలో జలగం - వనమా మధ్య వివాదం**

**రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసిన కొత్తగూడెం అసెంబ్లీ**

**అఫిడవిట్‌లో తప్పుడు వివరాలంటూ న్యాయస్థానంలో వ్యాజ్యాలు**


**తాజాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి హైకోర్టు నోటీసులు**

**భద్రాద్రి కొత్తగూడెం:** శాసనసభ ఎన్నికల ప్రక్రియ సందర్భంగా అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్‌లో సరైన వివరాలు అందించలేదనే వ్యాజ్యంపై వివరణ ఇవ్వాలంటూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేసి సాంబశివరావుకు రాష్ట్ర హై కోర్టు నోటీసులు పంపింది. దీంతో మరోసారి అఫిడవిట్ అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**జలగం వర్సెస్ వనమా..**

తెలంగాణ అసెంబ్లీకి రెండోసారి 2018లో జరిగిన ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం స్థానం నుంచి బీఆర్ఎస్ తరఫున జలగం వెంకటరావు, కాంగ్రెస్ నుంచి వనమా వెంకటేశ్వరరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో జలగంపై వనమా గెలుపొందారు. అయితే నామినేషన్ సందర్భంగా వనమా సరైన వివరాలు సమర్పించలేదంటూ జలగం వెంకటరావు వెంటనే హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన తర్వాత 2023 జూన్‌లో వనమా ఎన్నిక చెల్లదంటూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దీంతో ఆ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన తనను ఎమ్మెల్యేగా గుర్తించాలని శాసన సభ కార్యదర్శిని జలగం వెంకటరావు కోరారు. ఇంతలో హై కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వనమా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ అంశం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

**అప్పటి నుంచే రగడ..**



జలగం వర్సెస్ వనమా కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో ఈసారి ఎన్నికల సందర్భంగా నామినేషన్ల అంశంపై అన్ని పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. బీఆర్ఎస్ అయితే రాష్ట్ర కార్యాలయంలో నామినేషన్ పత్రాలు నింపేందుకు, సరి చూసుకునేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహించింది. ఇక కొత్తగూడెం విషయానికి వస్తే నామినేషన్ దరఖాస్తుల పరిశీలన గరం గరంగా జరిగింది. ఈ స్థానం నుంచి మొత్తం 36 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, బీఎస్పీ అభ్యర్థి వై. కామేశ్‌తో పాటు మరికొందరు అభ్యర్థులు అఫిడవిట్‌లో సమర్పించిన అంశాలపై మరో అభ్యర్థి జలగం వెంకటరావు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ఎన్నికల అధికారులు రాష్ట్ర అధికారులతో సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. కాగా ఇప్పుడు హై కోర్టులో వ్యాజ్యం దాఖలు కావడంతో మరోసారి అఫిడవిట్ అంశంపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు: ఇద్దరు అదనపు ఎస్పీలకు రిమాండ్

**హైదరాబాద్:** తెలంగాణలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించించారు. ఇదిలా ఉండగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలకు శనివారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం, ఈరోజు ఉదయమే వారిద్దరికి గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలో వీరికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో, పంజాగుట్ట పోలీసులు వీరిని చంచల్‌గూడా జైలుకు తరలిస్తున్నారు. ఇక, విచ్చలవిడిగా ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడిన వ్యవహారంలో ప్రణీత్‌తోపాటు వీరిద్దరి పాత్రను గుర్తించిన దర్యాప్తు అధికారులు వారిని అరెస్ట్ చేశారు. రాజకీయ ప్రముఖుల, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేయడంలో వీరిద్దరి ప్రమేయం గురించి కీలకాధారాలను సేకరించే పనిలో దర్యాప్తు బృందం నిమగ్నమైంది. భుజంగరావు ఎన్నికల ముందు వరకు పొలిటికల్ ఇంటెలిజెన్స్ విభాగంలో, తిరుపతన్న ఎస్ఐబీలో అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఓ మీడియా సంస్థ నిర్వాహకుడు శ్రవణ్ రావుకు పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురూ ఇప్పటికే దేశం దాటినట్లు వెల్లడి కావడంతో




లుక్‌అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. ప్రభాకర్ రావు అమెరికా, రాధాకిషన్ లండన్, శ్రవణ్‌రావు నైజిరియాలో ఉన్నట్టు సమాచారం. వీరితో పాటే విచారణకు రావాలని గతంలో ఎస్ఐబీలో పనిచేసిన తొమ్మిది మందికి నోటీసులిచ్చారు. ప్రణీత్‌రావు ఫోన్‌ట్యాపింగ్ సొంత నిర్ణయంతో జరిగింది కాదని.. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కొందరు నేతల కారణంగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు సిట్ బృందం భావిస్తోంది.

## కవితకు బిగ్ షాక్..

-మొదటి పేజి తరువాయి



ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే, ఆమె భర్త అనిల్ వ్యాపార లావాదేవీలు, కవితకు సన్నిహితంగా ఉండే వారి వివరాలను సేకరిస్తున్నారు. ఇదే సమయంలో కవిత ఆస్తులకు బినామీలు ఎవరైనా ఉన్నారా? అనే కోణంలోనూ విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు పనిచేసి బదిలీ అయిన కీలక అధికారితో పాటు ఓ రెవెన్యూ ఉ?ద్యోగిపైనా ఈడీ అధికారులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇలాంటి అన్ని వివరాల సేకరణ తర్వాత ఈడీ అధికారులు నిజామాబాద్‌కు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కొత్త పేరు తెరపైకి వచ్చింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మేనల్లుడు మేక శరణ్ పేరును ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అఫిడవిట్‌లో ప్రస్తావించింది. కవిత ఇంట్లో జరిపిన సోదాల్లో మేక శరణ్ ఫోన్ లభించిందని, రెండు సార్లు పిలిచినా శరణ్ విచారణకు రాలేదని కోర్టుకు ఈడీ తెలియజేసింది. సౌత్ లాబీ డబ్బు లావాదేవీల్లో శరణ్ దే కీలక పాత్ర ఉన్నదని మేక శరణ్ కవితకు అత్యంత సన్నిహితుడని, కవిత అరెస్ట్ సమయంలో శరణ్ ఇంట్లోనే ఉన్నారని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అరెస్ట్ సమయంలో శరణ్ ఫోన్‌ను సీజ్ చేసి పరిశీలించగా అందులో సౌత్ లాబీకి సంబంధించిన లావాదేవీల సమాచారం గుర్తించినట్లు తెలిపింది. దీంతో ఈడీ అతడిపై దృష్టి సారించింది. ప్రస్తుతం మేక శరణ్ అందుబాటులో లేరని తెలుస్తోంది.

## సరికొత్త వ్యుహంతో జనంలో బీజేపీ

-మొదటి పేజి తరువాయి




పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. తెలంగాణలో కూడా పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మంచి సానుకూల వాతావరణం ఉందని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ముఖ్యమైన నాయకుడిని సమన్వయ కర్తగా నియమించుకోవలని కోరారు. ప్రతి ఇంటికెళ్లి ప్రతి ఓటరును కలవాలని కేడర్‌కు సూచించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జీవితంలో ప్రధాని కాలేరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను అమలు చేయదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లు కైవసం చేసుకునే లక్ష్యంతో లోక్‌సభ ఎన్నికల సమరంలోకి దూకింది బీజేపీ. డబుల్ డిజిట్ టార్గెట్‌గా ఇప్పటికే అభ్యర్థులు ప్రచారంలో మునిగిపోయారు. ఇదే తరుణంలో ఎన్నికల వ్యూహాలకు మరింత పదునుపెట్టేలా హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీ అభ్యర్థులతో పార్టీ జాతీయ నేతలు సునీల్ భన్సల్, తరుణ్ చుగ్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్ ముఖాముఖి చర్చించారు. ఖరారైన 15 మంది ఎంపీ అభ్యర్థులతో విడివిడిగా చర్చలు జరిపారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎలాంటి పరిస్థితులు, బూత్ లెవల్ కో ఆర్డినేషన్, కొత్త, పాత నేతల మధ్య సమన్వయం పెంపొందించడంపై ఫోకస్ చేశారు. ప్రస్తుతం ఉన్న పరిణామాలను అనుకూలంగా మలుచుకోవడంతో పాటు గెలుపు కోసం ఎలాంటి కార్యాచరణతో వెళుతున్నారనే విషయాలను అభ్యర్థుల నుంచి రాబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామన్న భావన ప్రజల్లో ఉందని, కాంగ్రెస్ వైఫల్యాలే ప్రచార అస్త్రాలు అవుతున్నాయని ఎంపీ అభ్యర్థులు నేతలకు వివరించారు. లాగే సభలు, సమావేశాల కంటే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రధాని మోదీ పథకాలతో పొందుతున్న ప్రయోజనాలను వివరించాలని, ప్రతి ఓటర్‌ను బీజేపీ కార్యకర్తలు కలవాలని జాతీయ నేతలు ఎంపీ అభ్యర్థులకు సూచించారు. బీజేపీ పదాధికారుల సమావేశంలో కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్ పార్టీ మాటల గారడి చేస్తోందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పదాదికారుల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 29లోపు పార్లమెంట్ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం, ఈ నెల 30 నుంచి ఏప్రిల్ ఒకటి వరకూ అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఏప్రిల్ 6న రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవల్ బ్రేక్ ఫాస్ట్ బైటక్‌ల పేరుతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఒక్కో బూత్ లో కనీసం 370 కొత్త ఓట్లు వేయించాలని.. దేశంలో సింగిల్ గా 370 ఎంపీ స్థానాలు సాధించాలనే పక్కా వ్యూహంతో వెళుతోంది బీజేపీ.

## ఆదాయం రాబడిపై సర్కార్ దృష్టి

-మొదటి పేజి తరువాయి



వార్షిక రుసుముగా నిర్ణయించింది. ఇప్పటికే బ్లింక్ కామర్స్, టాటా స్టార్ బక్స్, రెడ్ రోజ్ వంటి పలు సంస్థలు ఔట్‌లెట్లు, కాఫీ షాపులు, సూపర్ మార్కెట్ల ఏర్పాటుకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. స్వయం సహాయక బృందాల మహిళలు వారి ఉత్పత్తులను విక్రయాలకు వీలుగా శిల్పారామం, చార్మినార్, గొల్కొండ వంటి పర్యాటక ప్రాంతాలలో నైట్ బజార్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మద్యం దుకాణాలకు మాత్రం నైట్ ఎకానమీలో అనుమతి లేదు.

**నేరాలు పెరిగే ప్రమాదం..**

నైట్ ఎకానమీకి అనుమతిస్తే మద్యం విక్రయాలతో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని పోలీసు శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. మత్తులో హింస, నేరాలకు పాల్పడే ప్రమాదాలుండటంతో ప్రత్యేకించి హెూటళ్లు, రెస్టారెంట్లలో రాత్రి పూట గొడవలు, హత్యలు వంటి నేరాలు పెరిగే అవకాశాలున్నాయి. ఒకవేళ ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే పోలీసు శాఖ వెంటనే సంబంధిత యాజమాన్యం అనుమతులను రద్దు చేస్తుంది.

**ఇవి పాటించాల్సిందే**


దుకాణ యాజమాన్యం, ఉద్యోగులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలి.
ప్రత్యేకంగా పని గంటలు, సెలవులను కేటాయించాలి.
జాతీయ సెలవు దినాలు, పండగ రోజుల్లో పని చేసే వారికి వేతనంతో కూడిన పరిహారం సెలవులను అందించాలి.
నైట్ షిఫ్ట్‌లో పనిచేసేందుకు మహిళ ఉద్యోగులను ముందస్తు అనుమతి కోరాలి. వారికి రవాణా సేవలు, భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదే.
యాజమాన్యం విధిగా రికార్డులను మెయింటెన్ చేయాలి.
పోలీసు చట్టం, నిబంధనలకు లోబడే ఆయా యాజమాన్యాలు కార్యకలాపాలు నిర్వర్తించాల్సి ఉంటుంది

## సంపాదకీయం

# రాజకీయ వైరస్‌కు ముగింపు ఎప్పుడు

తెలంగాణలో రాజకీయ పరిస్థితి చూసిన వారికి.. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ లో పదేళ్లు అధికార పార్టీ నేతలుగా ఉన్న వారు రేపటి నుంచి.. కాంగ్రెస్ పార్టీ అంటే మళ్లీ అధికార పార్టీ నేతలుగా చెలామణి అవబోతున్నారు. వారికి పార్టీ ముఖ్యం కాదు. అధికార పార్టీ అనే ట్యాగ్ ముఖ్యం. అయితే వారు గెలిచింది ప్రస్తుతం చేరుతున్న పార్టీకి వ్యతిరేకంగా. మరి ప్రజల సంగతేంటి ? వారి తీర్పును వీరు ధిక్కరిస్తున్నట్లేగా ? మోసం చేస్తున్నట్లే కదా అన్న ప్రశ్నలకు తావు లేదు. ఎందుకంటే అంతకు ముందు కేసీఆర్ అలాగే చేశారంటున్నారు. ఎవరిపైనా అనర్హతా వేటు పడలేదు. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ధిక్కరించగానే ఆరుగురిపై అనర్హతా వేటు వేశారు. కానీ అదే కాంగ్రెస్ లో చేరితే తెలంగాణలో వేటు పడటం లేదు. అంటే.. ఇక్కడే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పూర్తిగా ఫెయిలయిందని అర్థం అనుకోవచ్చు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం.. ప్రభుత్వాలను మార్చడం. ప్రజాభిప్రాయానికి విలువ లేదు. ప్రజాస్వామ్యానికి అర్థం లేదు. చేతిలో ఉన్న వ్యవస్థల్ని ఉపయోగించుకోవడం.. అడ్డ దిడ్డంగా ప్రభుత్వాల్ని మార్చేయడం...రాజకీయ పార్టీల్ని నిర్వీర్యం చేయడానికి ఫిరాయింపులు ప్రోత్సహించడం కామన్ గా మారింది. ఫిరాయింపుల చట్టంలోని లొసుగుల్ని వాడుకుంటూ.. అధికారంలో ఉన్న పార్టీలు పొలిటికల్ సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నాయి. అధికారం చూపించి భయపెట్టడం లేదా ప్రలోభ పెట్టడం ద్వారా ఎమ్మెల్యేల్ని ఆకర్షిస్తున్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ప్రభుత్వాలను ఎన్నుకునే విధానం ప్రజాస్వామ్యం. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. ప్రజలు ఎమ్మెల్యేలు, ఎంపీల్ని ఎన్నుకుంటే.. వారు పాలకుల్ని ఎన్నుకుంటారు. ఈ ప్రజాస్వామ్య లోపాలు.. ఇబ్బందుల గురించి చర్చించాలంటే.. చాలా పెద్ద టాపిక్ అవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అసలు లోపం.. రాజకీయ పార్టీల దగ్గరే కనిపిస్తోందని చెప్పుకోవచ్చు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చిందని తెలిసినా.. అనుకూలంగా మార్చుకోవడంలో రాజకీయ పార్టీలు రాటుదేలిపోతున్నాయి. దీనికి వారికి ఒకే ఒక్క ఆయుధం..అవసరం అవుతోంది. అదే అధికారం..ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పటికీ చాలా సందర్భాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో ఏర్పడ్డాయి. చాలా రాష్ట్రాల్లో విపక్ష పార్టీల నేతలు , ఎమ్మెల్యేలు అధికార పార్టీల్లో చేరిపోయారు. ఎవరూ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బీజేపీ ఉల్లంఘించడం లేదు. ఆ చట్టానికి చిక్కకుం డా..రాజకయం చేస్తున్నారు. మూడింట రెండు వంతుల మందిని విలీన చేసుకోవడం ఓ విధానం అయితే.. ప ప్రభుత్వాన్ని కూలదోయడానికి కావాల్సినంత మంది ఎమ్మెల్యేల్ని ఆకర్షిం చి... రాజీనామాలు చేయించడం మరో మార్గం. ప్రభుత్వం మైనార్టీలో పడిపోయి.. బలాన్ని నిరూపించుకోలేక వైదొలగాల్సిన పరిస్థితి కల్పిస్తు న్నారు. ఇందులో ఎక్కడా రాజ్యాంగ వ్యతిరేకం లేదు. కానీ నైతికతేనా అన్న ప్రశ్న వస్తోంది. రాజకీయాల్లో నైతికత అనే ప్రశ్నకు ఇప్పుడు తావు లేదు. అధికార పార్టీ సభ్యులుగా ఉన్నప్పటికీ తమకు అంతకు మించిన పదవి వస్తుందన్న ఆశతోనే రాజకీయ నేతలు దూకుళ్లకు సిద్ధమవుతున్నారు. అలాగే విపక్షంలో ఉండలేక చాలా మంది దూకేస్తున్నారు. ఇలాంటి నేతలు ఉన్నప్పుడు .. వారిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో.. అన్ని పార్టీలు అదే వ్యూహాన్ని అమలు చేస్తాయి. కాకపోతే.. అధికారంలో ఉన్న వారికి మాత్రమే ఈ అడ్వాంటేజ్ ఉంటుంది. చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అలాంటివి చాలా చేసింది. అందుకే ఇప్పుడు బీజేపీ చేసినా గతంలో కాంగ్రెస్ కూడా చేసింది కదా అన్న అభిప్రాయమే వినిపించింది. బీఆర్ఎస్.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నప్పుడు అదే చెప్పింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే చెబుతోంది. మీరు చేశారు కదా అని బీఆర్ఎస్ నేతల్ని ప్రశఅనిస్తోంది. కానీ అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి చేస్తున్న నష్టాన్ని మాత్రం గ్రహించలేకపోతున్నాయి. కుల, మత , ప్రాంతాల ఆధారంగా పుట్టిన పార్టీల్లో.. ఎదుగుతున్న నేతలు.. ఆయా పార్టీల్లో .. తమకు ప్రాధాన్యత ఉన్నంత వరకే ఉంటున్నారు. అధికారం అనుభవించినంత కాలం.. తాము ఉంటున్న పార్టీ భావజాలమే.. తమ నరనరాన ఉందని మీడియా ఎదుట నిరూపిస్తూ ఉంటారు. కానీ అధికారం పోయిన మరుక్షణం .. వారి భావజాలం... అధికార పార్టీకి అనుకూలంగా మారిపోతుంది. నయా రాజకీయ నేతల వ్యూహాలు భారత ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెబుతున్నాయి. మెజార్టీపై నిలబడే అతి పెద్ద డెమెక్రసీలో .. మెజార్టీ అనే దగ్గరకు చేరుకోవడానికి ఎన్నెన్నో మార్గాలు కనిపెడుతున్నారు. గతంలో ఫిరాయింపుల నిరోధక చట్టం చేసిన పార్టీలు.. అందులో లొసుగుల్ని కూడా పెట్టాయి. అధికార పార్టీకి ఎలాంటి హానీ జరగకుండా... ప్రతిపక్షాలను తాము చిన్నాభిన్నం చేయవచ్చు కానీ.. విపక్ష పార్టీలు మాత్రం అధికార పార్టీ వైపు చూడకుండా ఉండేలా చట్టం చేసుకున్నారు. వ్యవస్థల్ని పకడ్బందీగా రూపొందించకపోతే.. తాత్కలిక లాభాలే అలా రూపొందించేవారికి వస్తాయి. తర్వాత వారే బాధితులవుతారు. దీన్ని గుర్తించినా చట్టాన్ని గట్టిగా అమలు చేయలేకపోతున్నారు. ఫిరాయింపుదారులను ప్రజలు ఓటుతో శిక్షిస్తే తప్ప.. మార్పు వచ్చే అవకాశం లేదు.

# దక్షిణాదిపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం




దేశంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. సాధారణంగా ఎన్నికలంటేనే హైవోల్టేజ్. ఇప్పుడు ఎన్నికలు వేసవి కాలంలో జరుగుతున్నందున మరింత హీట్ రాజుకోనున్నాయి. మరోవైపు కేంద్రంలో తిరిగి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న సర్వేలతో ఎన్‌డిఎ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా' కూటమిని ఏర్పాటు చేసినా అధికారం వైపుగా తగినన్ని సీట్లు వస్తాయనడంలో అనుమానమేనని ఇప్పటివరకూ విడుదలైన సర్వేలు చెబుతున్నాయి. ప్రధానంగా బిజెపికి దక్షిణాది రాష్ట్రాల్లో తగిన ప్రాతినిధ్యం తక్కువే అని చెప్పాలి. అయితే నిన్నమొన్నటి వరకు బిజెపి కర్నాటక రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఆ తరువాత స్థానంలో తెలంగాణ రాష్ట్రమనే చెప్పాలి. అయితే ఇక్కడి బిజెపికి ఆశించినన్ని స్థానాలు లభించకపోయినా పార్టీ బలం గా పని చేస్తుందని చెప్పొచ్చు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పటికే రెండు దఫాలు పాలన సాగించింది. మూడోసారి హ్యాట్రిక్ సాధించేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది.

మొదటి నుండీ ఎన్‌డిఎ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందన్న విమర్శలు వస్తూనే ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం దక్షిణాదిలో బిజెపి పార్టీని బలోపేతం చేసుకోవడానికే చూస్తోందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని పలువురు వాదిస్తున్నారు.పన్ను రాబడిలో తమకు తక్కువ వాటా ఇస్తున్నారని తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల మధ్య ఆర్థిక సమాఖ్య ఏర్పాటు చేయాలని కూడా కర్నాటక డిమాండ్ చేస్తోంది. పన్నుల ద్వారా తమకు రావాల్సిన వాటాలో తక్కువ నిధులు పంపిణీ చేస్తున్నారని గత కొద్ది రోజులుగా కేరళ, కర్నాటక రాష్ట్రాలు కేంద్రంపై ఆరోపణలు గుప్పిస్తున్నాయి. తమిళనాడు ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ఆరోపణ చేస్తుండగా, తాజాగా ఇతర దక్షిణాది రాష్ట్రాలు కూడా ఆ రాష్ట్రానికి మద్దతుగా నిలిచాయి. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సమాఖ్య ఏర్పాటుకు కర్నాటక ప్రయత్నిస్తోంది. 2024 ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం మధ్యంతర ఆర్థిక బడ్జెట్ సమర్పించిన తర్వాత, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోదరుడు,

కాంగ్రెస్ ఎంపి డికె సురేశ్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలను ఇలా నిర్లక్ష్యం చేస్తే ప్రత్యేక దేశం డిమాండ్‌ను లేవనెత్తాల్సి వస్తుందని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు భారీ చర్చకు దారి తీశాయి. అంతేకాదు నిధుల పంపిణీలో కర్నాటకను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఫిబ్రవరి 7న ఢిల్లీలో నిరసన కార్యక్రమం కూడా చేపట్టారు.ఆ మరునాడు కేరళకు చెందిన ఎంఎల్ఎలు, ఎంపిలు కూడా తమ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఢిల్లీలో నిరసనకు దిగారు. ఆ కార్యక్రమానికి ప్రతిపక్షాలను కూడా ఆహ్వానించారు. తమిళనాడులోని డిఎంకె కూడా ఈ నిరసనలో పాల్గొంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇదే రకమైన ప్రకటన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల పంపకానికి సంబంధించి గత కొన్నేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రాల నుంచి సేకరించిన నిధులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళిన తర్వాత తిరిగి ఆయా రాష్ట్రాలకు పంపిణీ అవుతాయి. ఈ నిధుల కేటాయింపు వివిధ ప్రమాణాల ఆధారంగా జరుగుతున్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఈ నిధుల కేటాయింపు ఎలా చేయాలో నిర్ణయించడానికి ప్రతి ఐదేళ్లకు ఒక ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేస్తారు. ఈ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు పంచుకుంటాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు (2021- 2026) అమలులో ఉన్నాయి.

అయితే 13వ ఆర్థిక సంఘం ఉన్నంత వరకు ఆదాయంలో 32% మాత్రమే రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది. అయితే 14వ ఆర్థిక సంఘం ఈ విధానాన్ని కాస్తంత మార్చింది. రాష్ట్రాలకు నిధుల కేటాయింపును 32 నుంచి 42 శాతానికి పెంచింది. ప్రతి రాష్ట్రం ఈ 42 శాతం నిధులను ఎలా పంచుకోవాలో 14వ ఫైనాన్స్ కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ భాగస్వామ్యం ఆరు అంశాలను దృష్టిలో పెట్టుకొని మంజూరు చేస్తారు. అందులో రాష్ట్రాల విస్తీర్ణం (15% ), రాష్ట్రాల జనాభా (15%), అత్యల్ప తలసరి ఆదాయం (45%), అటవీ, పర్యావరణం (10%), పన్ను వసూలులో రాష్ట్రాల సామర్థ్యం (2.5%) ఉన్న రాష్ట్రానికి అదనపు నిధులు, జనాభా నియంత్రణలో రాష్ట్రాల పని తీరు (12.5%) ఉన్నాయి. 70వ దశకం మధ్యలో భారత దేశం తన జనాభా పెరుగుదలను నియంత్రించే ప్రయత్నాలను ముమ్మరం చేయడం ప్రారంభించింది.తొలి జాతీయ జనాభా విధానాన్ని 1976లో రూపొందించారు. దీని తర్వాత ఒక్కో రాష్ట్రం ఒక్కో స్థాయిలో జనాభా నియంత్రణ ప్రారంభించింది. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు తగ్గడం మెదలైంది.కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరగలేదు. జనాభా వేగంగా పెరగడం కొనసాగింది. ఆ విధంగా 1976 తర్వాత ఏర్పాటైన ఫైనాన్స్ కమిషన్లు 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా ఉపయోగించాయి. 14వ ఆర్థిక సంఘం వరకు ఇదే పద్ధతి ఉంది. కానీ, 15వ ఆర్థిక సంఘం తాజా జనాభా లెక్కలను ఉపయోగించాలని ఆదేశించింది. దీంతో 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

'కేంద్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం వచ్చే రాష్ట్రాలు దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ వాటిని ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగిస్తున్నారు' అని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ఆరోపించారు. 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన సిఫార్సులు దక్షిణాది రాష్ట్రాలకు మరో షాక్ ఇచ్చాయి. జనాభా నియంత్రణలో మెరుగైన పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు అదనపు పాయింట్లు ఇస్తామని ఫైనాన్స్ కమిషన్ చెప్పగా, ప్రారంభ సంవత్సరంగా 1976కి బదులు 2011ని పరిగణనలోకి తీసుకున్నారు. దీని ఫలితంగా 1970, 80లలో జనాభాను భారీగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆశించిన ప్రయోజనం పొందలేదు. అనంతరం మీడియాలో దీనికి సంబంధించిన చర్చలు, కథనాలు వచ్చాయి. కానీ రాజకీయంగా ముందుకు కదల్లేదు. అయితే పన్నుల వసూళు పంచివ్వడంలో దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే వాదన గత కొద్ది కాలంగా మళ్లీ మొదలైంది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం తమిళనాడుకు కేంద్ర ప్రభుత్వం రూ. 2,12,680 కోట్లు కేటాయించారు. రూ. 1,92,514 కోట్లు కర్ణాటక రాష్ట్రానికి పంపిణీ అయ్యింది. రూ. 2,34,013 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు.

గుజరాత్‌కు రూ. 1,84,154 కోట్లు పంపిణీ చేశారు. అయితే ఉత్తరప్రదేశ్‌కు రూ. 8,55,000 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ. 3,82,010 కోట్లు, బీహార్‌కు రూ. 4,78,751 కోట్లు పంపిణీ చేయడంతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రానికి చిన్నచూపు ఉందనేది ఈ లెక్కలతో తేలిపోయింది. ఈ వాదనను బిజెపి తమిళనాడు ఉపాధ్యక్షుడు నారాయణన్ తిరుపతి వ్యతిరేకిస్తున్నారు. కర్నాటక, తమిళనాడు మొదలైనవి అధిక ఉత్పత్తి కలిగిన రాష్ట్రాలు. అందువల్ల అక్కడ పన్ను ఆదాయం ఎక్కువగా ఉంటుంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నివాసితులు ఈ రాష్ట్రాల్లోని ఉత్పత్తులను కొని పన్నులు చెల్లిస్తారు. తమిళనాడు తీరప్రాంత రాష్ట్రం, ఇక్కడ ఓడరేవులు ఉన్నాయి. ఓడరేవులు ఉన్న రాష్ట్రాల్లో మాత్రమే ఫ్యాక్టరీలు ఏర్పాటవుతాయి. కాబట్టి నిధులను పంచుకోవాలి' అంటున్నారు. 'మరోవైపు తమిళనాడు వంటి రాష్ట్రాలు పన్ను మినహాయింపు ఉన్న కార్ల వంటి ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తాయి. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం ఎక్కువగా జరుగుతుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులపై పన్ను లేదు. కాబట్టి రెండు రాష్ట్రాలను పోల్చలేం.

అంతేకాకుండా ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల మధ్య నిధులు పంపిణీ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. నిజానికి కాంగ్రెస్ హయాంలో కంటే ఎక్కువ నిధులు పంపిణీ చేస్తున్నారు' అని నారాయణన్ అన్నారు. ఇపుడు దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సమాఖ్యను ఏర్పాటు చేయాలనే డిమాండ్ కూడా పెరిగింది. 2018లో 15వ ఆర్థిక సంఘం నిబంధనలను విడుదల చేసినప్పుడు దక్షిణాదిరాష్ట్రాలు అసంతృప్తితో ఉన్నందున ఆర్థిక మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చని కేరళ ఆర్థిక మంత్రి థామస్ ఐజాక్ సూచించారు. ఆ ఆలోచన కార్యరూపం దాల్చలేదు. అయితే దక్షిణాది రాష్ట్రాల పన్నుల విషయం తెరపైకి తేవడం ఎప్పటిలాగే కాంగ్రెస్ విభజన స్వభావాన్ని ప్రతిబింబిస్తోందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్ అధికారంలో లేనందున వారు విభజన గురించి మాట్లాడటం ప్రారంభించారు, వారు అధికారంలోకి రావడానికి ఏదైనా చేస్తారని ఇది నిరూపిస్తోంది అని నారాయణన్ ఆరోపించారు.

# జలధారలే జీవనాధారాలు..!

ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడివున్న వృక్షజంతుజాల ఉనికికి మూలాధారం సజల నదీ జలధారలే అని మనందరికీ తెలుసు. రసాయనశాస్త్ర వివరణ ప్రకారం రెండు హైడ్రోజన్ పరమాణువులు, ఒక ఆక్సిజన్ పరమాణువు కలిసి ఏర్పడిన త్రిపరమాణుక నీటి అణువు భౌతికంగా ఆవిరి, ద్రవం, మంచు రూపంలో అందుబాటులో ఉంటుంది. భూగోళంపై అందుబాటులో ఉన్న నీటిలో 2 శాతం మాత్రమే మానవ ఉపయోగానికి వీలుగా, 98 శాతం సముద్ర లవణ జలంగా లభ్యం అవుతున్నది. నీరు ప్రాణాధారమే కాదు సర్వవ్యాప్తం కూడా. భూగోళంపై అందుబాటులో ఉన్న సహజ నీటి వనరుల్లో సముద్రాలు, నదులు, ఉపనదులు, ఆనకట్టలు, సరస్సులు, చెరువులు, కుంటలు, బావులు లాంటివి అనేకం వస్తాయి. మానవాళి కనీస అవసరాలలో నీటికి తగు ధాన్యత ఉంది. తాగు, సాగు నీటికి ప్రపంచ దేశాలు నిరంతరం తపన పడటం జరుగుతోంది. డిజిటల్ యుగంలో కూడా నీటి కొరత ప్రపంచ ముఖ్య సమస్యగా మానవజాతిని పట్టి పీడిస్తున్నది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో '2030 వరకు అందరికీ నీరు, పారిశుధ్యం' అనే అంశం తీసుకోబడింది. నీటి ప్రాముఖ్యత, వృధాను అరికట్టడం, వర్షపు నీటి పరిరక్షణ, నీటి నిలువ ప్రదేశాల రక్షణ లాంటి అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో భాగంగా 1993 నుంచి ప్రతి ఏటా 22 మార్చి రోజున 'ప్రపంచ నీటి దినోత్సవం' నిర్వహిస్తారు. ఈ ఏడాది ప్రపంచ నీటి దినం-2024?నినాదంగా 'నీటి పరపతితో విశ్వ శాంతి (లివరేజింజ్ వాటర్ ఫర్ పీస్)' అనే అంశాన్ని తీసుకున్నారు. బావి ఎండినపుడు, నల్లా రానపుడు, బోర్‌లో నీరు లేక బావురుమన్నపుడు నీటి విలువ మనందరికీ తెలుస్తుంది.

ఇండియాలో నీటి కొరత అతి పెద్ద సమస్యగా నిలిచింది. భారతదేశంలోని ఫ్రెష్ వాటర్‌లో 80 శాతం వ్యవసాయ రంగానికే వినియోగపడుతున్నది. భారత వ్యవసాయంలో 50 శాతం నీటి ఆధార వరి, గోధుమలు, చెరకు, పత్తి లాంటి పంటలు మాత్రమే ఉన్నాయి. ఇండియాలోని వ్యవసాయ రంగాన్ని ఇతర దేశాలతో పోల్చితే రెండింతల నీటిని వినియోగిస్తున్నది. భారత్‌లో 63 శాతం బావుల ద్వారా, 26 శాతం ఆనకట్టల క్రింద వ్యవసాయం నడుస్తున్నది. భారత్‌లో దాదాపు 30 మిలియన్ల బోర్ బావులు ఉన్నాయి. ప్రపంచ భూగర్భ జలాల్లో 25 శాతం ఇండియా వినియోగిస్తున్నది. మన దేశంలోని దాదాపు 60 శాతం జిల్లాలు తీవ్ర నీటి కొరతను అనుభవిస్తున్నాయి. ప్రపంచ నీటి నాణ్యత సూచిక-2023 జాబితాలోని 179 దేశాల్లో భారత్ 139వ స్థానంలో నిలిచింది. నీటి కొరత కారణంగా మన జిడీపీలో 6 శాతం క్షీణత కనిపిస్తున్నది. దేశంలో సగం జనాభాకు సురక్షిత నీరు లభించడం లేదు. ఏడాదికి 2 లక్షల ప్రజలు నీటి కొరతతో మరణిస్తున్నారు. ఇండియాలో నేటికీ 82 శాతం కుటుంబాలకు సురక్షిత నల్లా నీరు దొరకడం లేదనే వాస్తవం మింగుడు పడడం లేదు.

గృహ అవసరాలు, ఆహారం, ఆరోగ్యం, విద్య, ఆర్థిక వృద్ధి, సంస్కృతి, పర్యావరణం లాంటివి నీటి లభ్యతకు సంబంధాన్ని కలిగి ఉంటాయి. బహుముఖీన ప్రయోజనం కలిగిన నీటి కొరత కారణంగా ప్రంపచ దేశాల మధ్య జల యుద్ధాలు జరిగే అవకాశాలు లేక పోలేదు. సహజంగా వర్షం రూపంలో ఉచితంగా నీరు లభించడం వల్ల దాని విలువ మనిషికి తెలియడం లేదు. నీటిని పొదుపుగా వాడటం, వర్ష నీటిని నిలువ ఉంచుకోవడం, నల్లా లీకేజీని అరికట్టడం, పర్యావరణ పరిరక్షణతో వర్షాలు పడటం, వాటర్‌షెడ్స్ నిర్మించడం, చెరువులు నింపడం, ఆనకట్టలు కట్టడం, బొట్టు బొట్టు ఒడిసి పట్టడం, భూగర్భ జలాలను కాపాడుకోవడం లాంటి చర్యలు తీసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు సురక్షిత నీటికి దూరంగా ఉన్నారు. జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వ్యవసాయరంగం వల్ల నీటి సమస్య ఏర్పడుతున్నది. కరోనా కల్లోలంలో చేతులను సబ్బుతో కడుక్కోవడం ప్రధానమైన అలవాటుగా మారింది. 2018-28 దశాబ్దాన్ని ఐరాస 'సుస్థిరాభివృద్ధికి నీటి చర్యల అంతర్జాతీయ దశాబ్దం'గా తీసుకోబడింది. పేదరిక నిర్మూలన, ఆర్థిక ప్రగతి మరియు పర్యావరణ పరిరక్షణల సాధనకు నీరు సహకరిస్తుంది. ప్రతి ముగ్గురిలో ఒకరు సురక్షిత నీటికి దూరంగా ఉన్నారు. 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 5.7 బిలియన్ల ప్రజలు సాలీన కొన్ని మాసలైనా నీటి కొరతను ఎదుర్కోబోతున్నారు. నీటి లభ్యతతో ఏటా 3.6 లక్షల శిశువుల ప్రాణాలు కాపాడబడుతున్నాయి. 2040 నాటికి ప్రపంచ శక్తి అవసరాలు 25 శాతం మరియు నీటి గిరాకీ 50 శాతం పెరుగుతాయని గమనించారు.

నీటి ఉపయోగాలలో తాగు, సాగు, వంట, స్నానం, జలవిద్యుత్ కేంద్రం, పర్యాటకం, వినోదం, రవాణ, పరిశ్రమలు, వృక్ష సంపద, శరీర శుద్ధి, చేపలు, జల సంపద, కిరణజన్య సంయోగక్రియ, పళ్ళు తోమడం, బట్టలు/పాత్రల శుద్ధి, నిర్మాణ రంగం, శరీర క్రియలు, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ, లాలాజలం ఊరడం, కీళ్ళ/కణజాలాలు/వెన్నెముక సంరక్షణలు, మలబద్ధక నివారణ, శారీరక క్రియాశీలత పెరగడం, బరువు నియంత్రణ, రోగాలను అడ్డుకోవడం, శక్తి జననం, రక్త ప్రసరణ, పోషకాల శోషణం, మానసిక స్థితిలో వృద్ధి, చర్మ సౌందర్యం, డీహైడ్రేషన్‌ను నివారించడం, జీర్ణక్రియకు సహకారం లాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి. జలమే జీవనాధారమని, నీరే పర్యావరణ పరిరక్షణకు ఔషధమని, సుజల స్రవంతియే సౌభాగ్య ప్రదాత అని నమ్ముదాం, వెలకట్టలేని నీరే మానవాళికి అపూర్వ ప్రసాదమని భావిద్దాం. బొట్టు బొట్టు నీటిని భద్రంగా ఒడిసి పట్టి దాచుకుందాం.

వాస్తవ నేస్తం
http://vaasthavanestham.com
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



## జర్నలిస్ట్ ను బెదిరించిన ఎస్సైని
# వెంటనే విధుల నుండి తొలగించాలి

- వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి
- ప్రభుత్వ స్పందన లేకుంటే వేలాది మందితో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా
- టీడీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్




**వాస్తవ నేస్తం,కరీంనగర్:** జిల్లా కేంద్రంలో ఆదివారం టీడీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లేడ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో వర్కింగ్ లో ఉన్న దళిత జర్నలిస్ట్ ను బాధ్యత గల ఒక ఎస్సై ఫోన్ చేసి ఇష్టానుసారంగా నానా బూతులు తిడుతూ, తుపాకీతో కాల్చి పారేస్తా అని బెదిరిండాన్ని తెలంగాణ డిజిటల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వివరాల్లోకి వెళితే.. నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ లో అక్రమ భవన నిర్మాణం చేపడుతున్న ఓ వ్యక్తిని జర్నలిస్ట్ పురుషోత్తం, మరో ఇద్దరు జర్నలిస్టులు సమాచారం అడగగా అతని మామ అయినటువంటి జగిత్యాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై రవీందర్ శెట్టి జోక్యం చేసుకుని జర్నలిస్ట్ పురుషోత్తంకు ఫోన్ చేసి తీవ్రంగా బెదిరించాడు. మీరు జర్నలిస్టులు అయితే ఏందీరా..100 మందిని తీసుకొచ్చి మిమ్మల్ని చంపేస్తా అంటూ తీవ్ర స్థాయిలో బెదిరించాడు. ఆ విషయం పై శుక్రవారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కమిటీ పాల్గొని దళిత జర్నలిస్టులను నానా రకాలుగా తిడుతూ,చంపేస్తా అంటూ బెదిరించినా ఎస్సై జక్క రవీందర్ శెట్టిని వెంటనే విధుల నుండి తొలగించి, అతని పై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిటల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుమన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వం ఎలాంటి స్పందన ఇవ్వకుంటే 10 వేల మంది జర్నలిస్ట్ లతో రాష్ట్రం మొత్తం స్థంభించే విధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లేడ నరేష్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రాజేష్,ప్రధాన కార్యదర్శి అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, తిరుపతి,నర్సయ్య,కిరణ్, అజయ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి: డీఎస్పీ నాగేందర్




**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి మండల కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆదివారం సీఆర్పీఎఫ్ బలగాలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఫ్లాగ్ మార్చ్ ప్రజలలో ఆత్మవిశ్వాసం నింపడానికి నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ కమాండెంట్ సాహూ, సిఐ భీమేష్, ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, ఏఎస్సై బలరాంనాయక్, పోలీసులు, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: రాష్ట్ర మంత్రి సీతక్క



**వాస్తవ నేస్తం,భైంసా:** మోదీ పాలనలో దేశానికి ఒరిగేది ఏమీ లేదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం బైంసా పట్టణంలోని గౌరీ శంకర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కార్యకర్తలు ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని అన్నారు. బీజేపీ పాలనలో అక్షింతలు, రామమందిరం పూల్వామా దాడి ఇలాంటి సంఘటనలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఎంతో చేసిందని, కాంగ్రెస్ తోనే నిజమైన అభివృద్ధి అని అన్నారు. బీజేపీ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందని, కార్పొరేటర్స్ తప్ప పేదలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావు, నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్
### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్





**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివకుమార్, లింగారెడ్డి, ముస్కుమోహన్, గడ్డం జీవన్ అనిల్, భాను ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## బాగాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం
### - పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం బాగాపూర్ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సత్యానంద సరస్వతి స్వామి పుట్టినరోజు వేడుకలు







**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున వెలసిన బ్రహ్మేశ్వరం ఆలయంలో సత్యానంద సరస్వతి స్వామీజీ 98 జన్మదిన వేడుకలు ఆదివారం గురుదత్త శాంతి ఆశ్రమం బ్రహ్మేశ్వరంలో స్వర్గీయులైన సత్యానంద సరస్వతి స్వామీజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా బాలయోగి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని స్మరించుకున్నారు. వివిధ పుణ్యక్షేత్రాల నుండి వచ్చినా స్వామీజీలు పాల్గొన్నారు. ఆర్కెస్ట్రా బృందం భక్తి పాటలతో భక్తులను ఆనందింపజేశారు. పలువురు మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని అందరూ కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను పూజించాలి, ప్రతి ఒక్కరు నేదుట కుంకుమ విభూది గంధం తప్పనిసరిగా పెట్టుకోవాలని అది మన హిందూ సాంప్రదాయమని అన్నారు. సత్యానంద సరస్వతి స్వామి బ్రహ్మేశ్వరం ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని స్వామి చేసిన సేవలు మరువలేనివని అయినా స్వర్గీయులైన కూడా విగ్రహ రూపంలో ఇక్కడే ఉన్నాడని అన్నారు అతి చిన్న వయసులో బ్రహ్మేశ్వర ఆలయానికి వచ్చి ఇక్కడే స్థిరపడి ఆ పరమశివుని సేవకు అంకితమయ్యాడు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని బ్రహ్మేశ్వర ఆలయానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వివిధ పుణ్యక్షేత్రం నుండి వచ్చిన స్వాములకు ఘనంగా సన్మానించారు స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల భక్తులు కాకుండా వివిధ గ్రామాల నుండి మహారాష్ట్ర నుండి నిజామాబాద్ నాందేడ్ హైదరాబాద్ నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు, యువకులు, సాధువులు, యూత్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్క సమావేశాన్ని బైకాట్ చేసిన జర్నలిస్టులు

- స్థానిక నాయకుల తీరుపై నిరసన
- జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు



**వాస్తవ నేస్తం,భైంసా:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో స్థానిక గౌరీ శంకర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అయితే ఈ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మీడియాకు సరైన గౌరవం దక్కలేదంటూ, కనీసం మీడియా పాయింట్ ఏర్పాటు చేయకుండా ప్రోగ్రాంను కండక్ట్ చేసేలా నాయకులు వ్యవహరించారంటూ, ఇలాంటి ఘటన జర్నలిస్టులకు అవమానం అంటూ, పలువురు మీడియా సోదరులు జర్నలిస్టులు ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రోగ్రాంను బై కట్ చేశారు.

## ఘనంగా లక్ష్మీ నారాయణ స్వామి
# కల్యాణ మహోత్సవం



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం బాగాపూర్ గ్రామంలోని లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ అర్చకుడు పేరంబుదూర్ నరసింహస్వామి ఆధ్వర్యంలో శాంతిపఠం, హోమం, పూర్ణాహుతి, స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై రాజు




**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంతో పాటు ఆయా గ్రామాల ప్రజలకు లోకేశ్వరం ఎస్సై రాజు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రతి ఒక్కరు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. హోలీ పండగను ఎవరికి ఇబ్బందికి కలగకుండా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.

## కారు బైకు ను ఢీకొని ఒకరు మృతిలి



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** కారు బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెంది మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బైంసా మండలం మాటేగాం సమీపంలో రైస్ మిల్లులో పనిచేసే బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీలు శనివారం అర్ధరాత్రి నిజామాబాద్ జిల్లా నందిపేట్ వైపు వెళ్తుండగా పంచగుడి బ్రిడ్జిపై లోకేశ్వరం వైపు వస్తున్న కారును అతివేగం అజాగ్రత్తగా నడపడంతో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొట్టింది. బీహార్ రాష్ట్రానికి చెందిన జితేందర్ కుమార్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న అభిషేక్ కుమార్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని రైస్ మిల్ యజమాని మహేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కన్నుల పండువగా కాముని దహన వేడుకలు





**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండల కేంద్రమైన లోకేశ్వరం తో పాటు వివిధ గ్రామాల్లో కనకాపూర్, అబ్దుల్లాపూర్, వట్టోలి, రాజుర, పిప్రి, మన్మద్, జోహార్ పూర్, ఆదివారం రాత్రి కాముని దహన వేడుకలు కన్నుల పండువగా జరుపుకున్నారు. ప్రధాన వీధుల్లో యువకులు గ్రామస్తులు ప్రత్యేకంగా కాముని దహనం కోసం ఏర్పాట్లు చేశారు. కాముని చుట్టూ నిండు కుండలతో ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బాజా భజంత్రీలతో ప్రధాన వీధుల గుండా గ్రామ పెద్దలు తిరుగుతూ కాముని దానం వేడుకల్లో పాల్గొన్నారు. మానవుల్లోని దుర్గుణాలు నశించి సద్గుణాలు పెంపొందించాలని కాముని దాహనం సందర్భంగా వేడుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కాముని దహన వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. కాముని దహనం తర్వాతి రోజు హెూలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున హెూలీ పండుగ

హెూలీ పండుగ ప్రతీ సంవత్సరం ఫాల్గుణ మాసం (ఫిబ్రవరి–మార్చి) పౌర్ణమి రోజున హెూలీ పండుగ జరుపుకుంటారు. ఈరోజు స్నేహితులు, బంధువులు ఒక దగ్గర చేరి రంగులు చల్లుకుంటూ, కోలాటాలతో సందడి చేసుకుంటారు. అంతే కాకుండా సాంప్రదాయ నృత్యాలు చేస్తూ భగవంతుని సేవలో మునిగితేలుతుంటారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆనవాయితీ కొనసాగుతూ వస్తుంది. వసంత కాలంలో వచ్చే ఈ పండగను హిందువులు చాలా ఘనంగా జరుపుకుంటారు. అసలు ఈ హెూలీకి ఉన్న ప్రత్యేకత ఏంటి? హెూలీ పండగ ఎందుకు జరుపుకుంటారు? ఎవరు ఈ హెూలీ పండగ జరుపుకోవడానికి కారణం వంటి విషయాలు తెలుసుకోవడం సబబు .హెూలీ పర్వదినం వెనుక చాలా పురాణ గాథలు ఉన్నాయి.

ప్రాచీన భారతదేశంలో హిరణ్యకశిపుడు అనే శక్తివంతమైన రాక్షస రాజు ఉన్నాడు. విష్ణువు చేతిలో చనిపోయిన తన తమ్ముడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని సంవత్సరాలుగా బ్రహ్మ అనుగ్రహం కోసం ప్రార్థించాడు. చివరకు బ్రహ్మ అతనికి ఒక వరం ఇస్తాడు. “అతన్ని మానవుడు లేదా జంతువు, ఇంటి లోపల లేదా బయట, పగటిపూట లేదా రాత్రిపూట, అస్త్రాలు, ప్రక్షేపక ఆయుధాలు, లేదా ఏ శాస్త్రా, చేతితో పట్టుకున్న ఆయుధాలు, మరియు భూమి మీద లేదా నీరు లేదా గాలి, సర్పాల చేతగాని, సరీసృపాల చేతగాని, అగ్నిలోగాని, ఆకాశంలోగాని” మరేవిధంగా తనకు చావు రాకూడదని వరం సంపాదిస్తాడు. దీంతో హిరణ్యకశిపుడు తనను తాను దేవుడిగా భావించడం మొదలుపెట్టాడు మరియు తనను దేవుడిలా ఆరాధించాలని ప్రజలను ఆదేశిస్తాడు. అంతే కాకుండా ముల్లోకాలకు ముచ్చెమటలు పట్టించసాగాడు. తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణు మూర్తికి గొప్ప భక్తుడు. ఇది తెలిసి ప్రహ్లాదుని మనసు మార్చడానికి శతవిధాలా ప్రయత్నించి విఫలమవుతాడు. ఇంకా లాభం లేదనుకొని కన్నకొడుకుని చంపాలని నిర్ణయించుకుంటాడు. హిరణ్యకశిపుడు సోదరి అయిన ‘హెూలిక’ సహాయంతో ప్రహ్లాద్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. ఎందుకంటే, ఆమెను అగ్ని ఏమీ చేయలేదు. ఒక ఫైర్ వెలిగించి, హెూలిక ప్రహలాద్‌ను పట్టుకొని దానిపై కూర్చుంది. ఆ పైన నిప్పంటిచుకుంటుంది ‘హెూలిక’. అందరూ చూస్తుండగానే ‘హెూలిక’ మంటల్లో కాలి బూడిదవుతుంది. విష్ణు నామ స్మరణ చేసే ప్రహ్లాదుడు సురక్షితంగా బయటపడతాడు. హెూలిక ఓటమే చెడును అంతం చేసినట్టుగా భావించి హెూలీ పండగ రోజు హెూలిక దహనం చేస్తారు. ఆ తరవాత హిరణ్యకశిపుణ్ని ఇంటా బయటాకాక ద్వారం మీద తొడలమీద పెట్టుకొని గోళ్ళతో గుండెను చీల్చి నరసింహావతారంలో ఉన్న భగవంతుడు చంపేస్తాడు. హెూలీ వెనక మరో కథ కూడా ప్రచారంలో ఉంది. కృష్ణ భగవానుణ్ణి రాధా మరియు కొంత మంది స్త్రీలు నల్లవాడు మా కృష్ణుడు అని వెక్కిరించడంతో ఈ విషయాన్ని తన తల్లికి చెప్పడంతో, రాధకు రంగు పూయమని చెప్పగా, అప్పుడు కృష్ణుడు, రాధా మరియు గోపికలు కలిసి ఈ రంగుల ఉత్సవాన్ని జరుపుకోవడంతో అది హెూలీగా జరుపుకుంటారు అని చెప్తుంటారు. ఇప్పటికీ కృష్ణలీలలతో ముడిపడి ఉన్న బృందావన్, మధుర, బరసానా వంటి పుణ్యక్షేత్రాలలో హెూలీని ఘనంగా జరుపుతారు. హెూలీ రోజున రాధాకృష్ణులను ఊరేగించడం కూడా ఉత్తరభారతదేశంలో చూడవచ్చు. హెూలీ తరువాత వచ్చే పంచమినాటి వరకూ కూడా ఈ సంబరాలు సాగుతాయి.



దైవకార్య నిమిత్తం యోగ నిష్ఠలో ఉన్న పరమేశ్వరుడికి తపోభంగం కలిగించమని దేవతలందరూ మన్మథుడిని కోరడంతో ఆయన శివుడి మీదకు తన బాణం ప్రయోగిస్తాడు. దీంతో ఆగ్రహం చెందిన పరమేశ్వరుడు తన మూడో కంటిని తెరచి మన్మథుడిని బూడిద చేస్తాడు. మదనుడి భార్య రతీదేవి పరమేశ్వరుడిని వేడుకోవడంతో బోళా శంకరుడు కరిగిపోయి మన్మథుడు రతీదేవికి మాత్రమే కనిపించేలా వరమిచ్చాడు అలా మళ్లీ మన్మథుడు రతీదేవికి దక్కాడు.

కారణాలు ఏవైనా... రంగులతోనూ, మంటలతోనూ జరుపుకొనే ఈ రోజు మన ముఖ్య పండుగలలో ఒకటిగా నిలిచిపోతుంది. బాన్ఫైర్ (%దీశీఅటఱతీవ%) పేరుతో మంటలు వేసి, ఆ మంటల చుట్టూ నలుగురూ కలిసి ఆడిపాడే సంప్రదాయం ప్రపంచమంతా ఉన్నదే! కానీ ఆ సంప్రదాయానికి భోగిపేరుతోనో, హెూలీ పేరుతోనో ఓ అందమైన రూపాన్నిచ్చి... అనాదిగా ఓ పండుగలా కొనసాగిస్తున్న ఘనత మాత్రం భారతీయ సంస్కృతిదే! ఇక అరమరికలు లేకుండా రంగులు చల్లుకునే ఆచారం కూడా, ఏ ఆధునిక ఉత్సవానికీ తీసిపోదు. మరి హెూలీ అంటే ఇష్టపడనిది ఎవరు? అందుకే దేశంలోని పలు ప్రాతాల వారు వారు సాంప్రదాయాలకు తగ్గట్టు ఈ పండగను జరుపుకుంటూ ఉంటారు. ఎవరెలా జరుపుకున్నా హాని చేయని రంగులు, సాంప్రదాయ రంగులతో హెూలీ ఆడడం శ్రేయ స్కరం అందరికి హెూలీ పర్వదిన శుభాకాంక్షలు.

ఇర్ల గణేష్, సీనియర్ జర్నలిస్టు
– ముధోల్ నియోజకవర్గం
– 9553994656

# బోనాలు.. ఆధ్యాత్మిక సంబరాలు..

**– సంస్కృతి సంప్రదాయాలకు మన పల్లెలు పట్టుగొమ్మలు**
**– అమ్మ దయతో ప్రజలంతా బాగుండాలి: నీలం మధు ముదిరాజ్**

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** బోనాలు ఆధ్యాత్మిక సంబరాలని, పేద, ధనిక తేడా లేకుండా ఐక్యమత్యంతో పల్లెల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకారమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండలం గడ్డ పోతారం గ్రామంలో కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో సంస్కృతి, సంప్రదాయలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలు, జాతరాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయి,మాజీ సర్పంచ్ అశోక్,మాజీ చైర్మన్ మాణిక్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కుమార్, వార్డు సభ్యులు కార్తీక్,నర్సింగ్ రావు,వీరేశం గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ సుభాష్, దేవాలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్,చక్రపాణి, శ్రీనివాస్ నర్సింగరావు, మాణిక్యం,దేవయ్య,పి చంద్రయ్య,కే కృష్ణమోహన్,అర్జున్, సత్యనారాయణ,ఏ శ్రీనివాస్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ కోదండరాంకు వినతి పత్రం అందజేత



**వాస్తవ నేస్తం,నిర్మల్:** జిల్లా కేంద్రంలో పెన్షనర్ల భవన్ లో జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కార సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నునెల శ్రీనివాస్ ఆచార్య, సంకల్ప సొసైటీ మెంబర్స్ జిల్లా కేంద్రంలో గల సంకల్ప సొసైటీ వారి యొక్క సమస్యలను పరిష్కరించాల్సిందిగా వినతి అందజేశారు. ఇందులో సొసైటీ నాయకులు వినోద్, రాము, కృష్ణ, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి

**– జిల్లా ఎస్పీ గౌష్ ఆలం**



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, హెూలీ పండుగ సందర్భంగా జిల్లా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు.

## రంగుల పండుగ హెూళి

రంగు రంగుల పండుగ హెూళి
రంగుల హెూళి జీవన కేలి
ప్రాచీనమైన పండుగ హెూళి
పాటల పండుగ హెూళి
ఆనందాల పండుగ హెూళి!!

మోదుగు పూలచే రంగులతో ఆటపాట
పిల్లల పాటల హెూళి
పొద్దంతా పాటల పండుగ
రంగుల హరివిల్లు హెూళి!!

తెలంగాణ యాసలో పాటల హెూళి
వసంత ఋతువు రాకతో వచ్చే పండుగ
పాటలతో మొదలయ్యే పండుగ
పది రోజుల పాటల పండుగ

మగవారు కొలలతో ఆట ఆడే పండుగ
స్త్రీల చప్పట్లతో పాటల పండుగ
ప్రకృతితో ముడిపడిన పండుగ హెూలీ
పల్లె పల్లె నా పాటల పండుగ!!



**రచన:–**
**దేవులపల్లి రమేశ్**
**నంగునూర్, సిద్ధిపేట**
**9963701294**

## రేవంత్.. రైతులకు లీగల్ నోటీసులా?: కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాటలను మర్చిపోయారని మండిపడ్డారు. రైతుల పంట రుణాలపై కాంగ్రెస్ సర్కారు మౌనం వహిస్తూ.. రైతన్నలకు లీగల్ నోటీసులను పంపుతోందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను పచ్చి దగా, నయవంచనతో మోసం చేస్తోందన్నారు. ‘ఇవి ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు.. బ్యాంకుల్లో రుణాలున్న రైతులెవ్వరూ రూపాయి కట్టొద్దు. డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తాం. ఇప్పటివరకు లోన్ తీసుకోనోళ్లు పోయి తెచ్చుకోండి.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఘనంగా కామ దహనం జరిగింది

**శంకర్‌పల్లి:** : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో కామదహనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోని శంకర్పల్లి పట్టణంలో నీ ప్రతి వార్డులోఘనంగా కామ దహనం జరిగింది.ముఖ్యంగా పట్టణంలోని విఠలేశ్వరా ఆలయం ముందు మరియు గణేష్ నగర్ కాలనీ, అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీ, చిన్న శంకర్పల్లి, హనుమాన్ నగర్,సింగాపురం, ఫతేపురం, రామంతపురం, బుల్కాపురం, లలో కామ దాహం జరిగింది.

# జాబ్ మార్కెట్‌లో ఇప్పుడిదే ట్రెండ్..
# ఉద్యోగుల్ని మోసం చేస్తున్న కంపెనీలు

ప్రపంచ వ్యాప్తంగా ఓ వైపు కొనసాగుతున్న ఉద్యోగుల తొలగింపు. మరోవైపు పెరిగిపోతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగం. ఫలితంగా జాబ్ మార్కెట్ కఠిన పరిస్థితులు ఎదుర్కొంటుంది. ఈ తరుణంలో అదే జాబ్ మార్కెట్‌లో 'గోస్ట్ జాబ్స్' ట్రెండ్ మొదలైనట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ థ్రెడ్ యూజర్, హెచ్ఆర్ విభాగంలో పనిచేసే మౌరీన్ క్లాఫ్ అనే మహిళా ఉద్యోగి జాబ్ మార్కెట్‌లో సరికొత్త ట్రెండ్ గురించి షేర్ చేశారు. ఇంతకీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న గోస్ట్ జాబ్స్ ఏంటో తెలుసా?

### గోస్ట్ జాబ్స్ ట్రెండ్

గోస్ట్ జాబ్స్ ట్రెండ్ గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే..ఓ టెక్ కంపెనీలో సంబంధిత విభాగాల్లో పనిచేసేందుకు ఉద్యోగులు కావాలి. ఇందుకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాం. అప్లయ్ చేసుకోవచ్చంటూ సదరు కంపెనీ హైరింగ్ కేటగిరిలో సమాచారం ఇస్తుంది. పనిలో పనిగా అందులో ఓపెన్ అనే ఆప్షన్ ఉంచుతుంది. ఆ ఆప్షన్‌పై క్లిక్ చేసి కంపెనీకి కావాల్సిన అర్హతలు ఉన్న అభ్యర్థులు జాబ్స్ కోసం అప్లయ్ చేస్తుంటారు. అసలు కథ అక్కడే మొదలవుతుంది. రోజులు, నెలలు గడుస్తున్నా ఉద్యోగాలకు అప్లయ్ చేస్తున్నా ఇంటర్వ్యూ కాల్ రాదు. కానీ కంపెనీ వెబ్‌సైట్ హైరింగ్ కేటగిరిలో ఉద్యోగులు కావాలనే సంకేతం ఇస్తూ ఓపెన్ అనే ఆప్షన్‌ను అలాగే ఉంచుతుంది. ఇదిగో ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతున్నాయి ఆయా కంపెనీలు. దీన్ని గోస్ట్ జాబ్స్ అని పిలుస్తున్నారు.

### ఘోస్ట్ జాబ్ అంటే ఏమిటి?

ఘోస్ట్ జాబ్స్ అంటే తమ సంస్థలో ఖాళీలు ఉన్నాయి. జాబ్స్ కోసం అప్లయ్ చేసుకోవచ్చంటూ ప్రకటనలు ఇస్తాయి. కానీ ఉద్యోగుల్ని నియమించుకోవు. దీనికి కారణం కంపెనీని బట్టి ఉంటుంది. అయితే ఎక్కువ శాతం కంపెనీలు ఉద్యోగుల్ని నియమించుకునేందుకు తమ వద్ద నిధులు లేకపోవడం, టాలెంట్ ఉన్న అభ్యర్థుల్ని గుర్తించేందుకు ఇలా చేస్తాయి.




లేదంటే ఈ ఓపెన్ జాబ్‌లు త్వరలో ఖాళీ అవుతున్న ఉద్యోగాలకు ముందుగానే కొత్త వారిని ఎంపిక చేసుకునేందుకు ఇలా చేసేందుకు అవకాశం ఉందంటూ పలు నివేదికలు చెబుతున్నాయి.


### హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ఏం చెబుతోంది

హార్వర్డ్ బిజినెస్ స్కూల్ అధ్యయనం ప్రకారం.. కరోనా కష్టాలంలో చేస్తున్న ఉద్యోగులకు రాజీనామాలు చేసే సంఖ్య పెరగడం, ఆర్థిక అనిశ్చితి కారణంగా ఘోస్ట్ జాబ్స్ ఉద్యోగాల సంఖ్య పెరిగినట్లు అంచనా. అంతేకాదు భవిష్యత్‌పై స్పష్టత లేని కంపెనీలు ఇలా ఘోస్ట్ జాబ్స్‌లో ఉద్యోగుల్ని నియమించుకోవడం ఓ కారణమని అధ్యయనం తెలిపింది.

### ఉద్యోగం నిజమా? కాదా? అని తేల్చేదెలా?

ఓ కంపెనీ ఉద్యోగాలకు ప్రకటన ఇచ్చినప్పుడు అవి నిజమా? కాదా? అని తెలుసుకునేందుకు పలు అంశాలు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఘోస్ట్ జాబ్స్‌లో ఉద్యోగులు చేయాల్సి విధులు, ఇతర జీతభత్యాల గురించి అస్పష్టంగా ఉంటుంది. ఒక అభ్యర్థి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు కొన్ని సందర్భాల్లో వారాలు లేదా నెలల తరబడి ఎలాంటి స్పందన ఉండదు. దీన్ని ఘోస్ట్ జాబ్స్ అని అర్థం చేసుకోవాలి. లేదంటే తమ కంపెనీలో ఉద్యోగం ఉందని, అదే జాబ్స్ రోల్ ఎక్కువ కాలం ఉంచితే దాన్ని ఘోస్ట్ జాబ్‌గా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

## ఆపిల్‌లో లేఆఫ్స్..
## వరుసగా ప్రాజెక్టులు మూసేస్తున్న టెక్ దిగ్గజం?!



గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్.. ఐ-ఫోన్లు అన్నా.. ఆపిల్ వాచ్‌లు అన్నా.. అందరూ ఎగిరి గంతేస్తారు. ఎంతో విలువైన ఆపిల్ కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పాలా.. కానీ, ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులను కుదిస్తోందని వార్తలొచ్చాయి. ఐ-ఫోన్ తయారీ సంస్థ ఆపిల్.. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాజెక్టును మూసేయాలని నిర్ణయానికి వచ్చింది. దీంతో ఆ ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులకు లే-ఆఫ్ ఇవ్వనున్నదని తెలుస్తున్నది.కొంత కాలం క్రితం 'సెల్ఫ్ డ్రైవింగ్ కారు' ప్రాజెక్టును మూసేసింది. ఇప్పుడు తమ స్మార్ట్ వాచ్ డిస్ ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్ ప్రాజెక్టును మూసేస్తున్నది. కొంత కాలం క్రితం మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీని నిలిపేసింది. మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండటంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుక్కునే వారు. అయితే, డిస్ ప్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజినీరింగ్ టీంలో మార్పులు చేస్తున్నదని సమాచారం. ఈ నేపథ్యంలో అమెరికా, ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ పోస్టులను తొలగిస్తున్నది. దీంతో ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నారన్న సంగతి ఆపిల్ వెల్లడించలేదు. ఉద్యోగులు పని చేస్తున్న ప్రాజెక్టులను మూసేయడానికి ముందు వారు ఇతర ప్రాజెక్టుల్లో తమకు వీలైన ఉద్యోగం వెతుక్కునేందుకు అనుమతి ఇస్తుంది. కానీ అందరికీ ఆ అవకాశం రాదు. కనుక మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు ఆపిల్ చర్యలు తీసుకుంటున్నదని బ్లూంబర్గ్ ఓ వార్తా కథనం ప్రచురించింది.

# టీసీఎస్‌కు భారీ లాస్.. రిలయన్స్ కు లబ్ధి




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,134. 58 కోట్లు కోల్పోయి, రూ.14,15,793.83 కోట్లకు పరిమితమైంది. టాప్-10 సంస్థల్లో టీసీఎస్‌తోపాటు ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.98 లక్షల కోట్లు పతనమైంది. వాటిలో ఇన్ఫోసిస్, ఎఫ్ఎంసీజీ మేజర్ హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఉన్నాయి. ఇన్ఫీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.52,29 1.05 కోట్లు నష్టపోయి రూ.6,26,280.51 కోట్లకు పరిమితం కాగా, హెచ్‌యూఎల్ రూ.16.834.82 కోట్లు పతనమై రూ.5,30,126.53 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.11.701.24 కోట్ల పతనంతో రూ.5,73,266.17 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.6,996.87 కోట్లు కోల్పోయి రూ.10,96,154.91 కోట్లతో సరిపెట్టుకున్నది. మరోవైపు రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.49,152.89 కోట్లు పెరిగి రూ.19,68,748.04 కోట్లకు చేరుకున్నది. ఎస్బీఐ, ఐటీసీ, భారత్ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ పుంజుకున్నది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.12,851.44 కోట్లు పెరిగి రూ.6,66,133.03 కోట్లు, ఐటీసీ ఎం-క్యాప్ రూ.11,108.51 కోట్ల లబ్ధితో రూ.5,34,768.59 కోట్లకు, భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.9,430.48 కోట్లు లాభ పడి రూ.6,98,855.66 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.8,191.79 కోట్లు పుంజుకుని రూ.7,65,409.98 కోట్లకు చేరుకున్నది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) నిలిచాయి.

స్పోర్ట్స్

# తొలి మ్యాచ్‌లో శివాలెత్తిన శాంసన్..
# ఐదేండ్లుగా యాభైకి తగ్గలేదుగా!

ఐపీఎల్ అంటేనే పరుగుల వరద. పవర్ హిట్టర్లకు కేరాఫ్ అయిన ఈ మెగా టోర్నీలో రికార్డుల వీరులకు కొదవే లేదు. ఇక రాజస్థాన్ రాయల్ కెప్టెన్ సంజూ శాంసన్ విషయానికొస్తే అతడికి ఐపీఎల్‌లో గొప్ప రికార్డే ఉంది. అలవోకగా భారీ సిక్సర్లు బాదే శాంసన్ గత ఐదేండ్లుగా తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ కొడుతూ వస్తున్నాడు. తాజాగా 17వ సీజన్ తొలి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఈ డాషింగ్ బ్యాటర్ అర్ధ శతకంతో చెలరేగాడు. తద్వారా వరుసగా ఐదు సీజన్ల తొలి మ్యాచ్‌లో సంజూ యాభైకి తగ్గకుండా స్కోర్ చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. సిక్సర్ల వీరుడిగా పేరొందిన శాంసన్ ఐపీఎల్ 2020 ఎడిషన్ నుంచి ఫస్ట్ మ్యాచ్‌లో కనీసం హాఫ్ సెంచరీ బాదేస్తున్నాడు. 2020లో చెన్నై సూపర్ కింగ్స్‌పై సంజూ 34 బంతుల్లోనే 74 రన్స్ కొట్టాడు. 2021లో పంజాబ్ కింగ్స్‌పై ఏకంగా సెంచరీతో కదం తొక్కాడు. ఆ మ్యాచ్‌లో సిక్సర్ల వర్షం కురిపించిన ఈ పవర్ హిట్టర్ 63 బంతుల్లోనే 119 రన్స్ కొట్టేశాడు.



### మూడో బ్యాటర్‌గా..

అనంతరం ఐపీఎల్ 15వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబా ద్‌పై శాంసన్ తన తడాఖా చూపించాడు. కేవలం 27 బంతుల్లోనే 55 పరుగులు బాదాడు. 16వ సీజన్‌లో మళ్లీ హైదరాబాద్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో (55) హాఫ్ సెంచరీతో మెరిశాడు. అంతేకాదు టీ20ల్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అత్యధికంగా 23 ఫిఫ్టీలు బాదిన మూడో ఆటగాడిగా శాంసన్ మరో రికార్డు సృష్టించాడు. జోస్ బట్లర్ 23, అజింక్యా రహానే 23 అర్ధ శతకాలతో తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు.

## కేఎల్ రాహుల్ సంచలన క్యాచ్..
## బట్లర్‌కు మైండ్ బ్లాంక్!



ఐపీఎల్-2024లో భాగంగా జైపూర్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ సూపర్ క్యాచ్‌ను అందుకున్నాడు. అద్భుతమైన క్యాచ్‌తో రాజస్తాన్ రాయల్స్ ఓపెనర్ జోస్ బట్లర్‌ను రాహుల్‌ను పెవిలియన్‌కు పంపాడు. రాజస్తాన్ ఇన్నింగ్స్ 2 ఓవర్ వేసిన నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో ఐదో బంతికి బట్లర్ కవర్ డ్రైవ్ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. అయితే షాట్ సరిగ్గా కనక్ట్ కాకపోవడంతో బంతి ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ దిశగా వెళ్లింది. ఈ క్రమంలో కేఎల్ రాహుల్ రైట్ సైడ్ డైవ్ చేస్తూ అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. ఇది చూసిన బట్లర్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో గాయపడ్డ రాహుల్.. దాదాపు రెండు నెలల తర్వాత తిరిగి మైదానంలో అడుగుపెట్టాడు. త్వరలో జరగనున్న టీ20 వరల్డ్‌కప్ 2024లో భారత వికెట్ కీపర్‌గా రాహులే వ్యవహరించనున్నాడు.

# రెండేండ్ల తర్వాత తొలి సెమీస్..
# ఓటమితో వెనుదిరిగిన భారత షట్లర్

ప్రతిష్ఠాత్మక స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్ పోరాటం ముగిసింది. రెండేండ్ల తర్వాత ఒక మెగా టోర్నీ సెమీస్ చేరిన కిడాంబి శ్రీకాంత్ ఓటమితో ఇంటిదారి పట్టాడు. ఆదివారం చైనీస్ తైపీ షట్లర్ లిన్ చ యూతో జరిగిన మ్యాచ్‌లో 21-15, 9-21, 18-21తో పరాజయం పాలయ్యాడు. దాంతో, స్విస్ ఓపెన్‌లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. మాజీ వరల్డ్ నంబర్ 1 అయిన శ్రీకాంత్ స్విస్ ఓపెన్‌లో అదరగొట్టాడు. క్వార్టర్స్‌లో చైనీస్ తైపీ ఆటగాడికి చెక్ పెట్టి సెమీస్‌కు దూసుకెళ్లాడు. బీడబ్ల్యూఎఫ్ టోర్నీలో 2022 నుంచి ఒక్క టైటిల్ గెలవని శ్రీకాంత్.. సెమీస్‌లో అనూహ్యంగా కంగుతిన్నాడు. గంట ఐదు నిమిషాల పాటు జరిగిన పోరులో లీన్ చ ధాటికి చేతులెత్తేశాడు. ఇక పురుషుల సింగిల్స్‌లో యువ కెరటం ప్రియాన్షు రజావత్ సైతం క్వార్టర్స్‌లోనే వెనుదిరిగాడు. టీ.సీ చౌ చేతిలో 21-15, 21-19తో చిత్తుగా ఓడిపోయాడు.



# ఫ్యామిలీ స్టార్ టీం డబుల్ బొనాంజా

విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి ఫ్యామిలీ స్టార్ గీతగోవిందం ఫేం పరశురాం డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే గ్లింప్స్, టీజర్ రిలీజ్ చేసి ఫ్యామిలీ స్టార్‌గా విజయ్ దేవరకొండ సందడి ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు పరశురాం. తాజాగా మూవీ లవర్స్‌కు అదిరిపోయే అప్‌డేట్స్ అందించారు మేకర్స్. ఫ్యామిలీ స్టార్ థర్డ్ సాంగ్ మధురం కదాను మార్చి 25న లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అదేవిధంగా ఫ్యామిలీ స్టార్ ట్రైలర్‌ను మార్చి 28న విడుదల చేయనున్నారు. చాలా ఎక్జయిటింగ్‌గా ఉందంటూ ట్వీట్ చేశాడు విజయ్ దేవరకొండ. సాంగ్ లుక్‌తోపాటు విజయ్ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫ్యామిలీ స్టార్ పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. వచ్చే నెల కోసం మీ మనిషి తిరిగి వచ్చేశాడు.. ఫ్యామిలీ స్టార్‌ను చూసేందుకు కేవలం రెండు వారాలు మాత్రమే ఉంది.. అంటూ ట్వీట్ చేసి అందరినీ ఖుషీ చేశాడు విజయ్ దేవరకొండ. ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ, మృణాళ్ ఠాకూర్, నిర్మాత దిల్ రాజు సూపర్ స్టైలిష్ లుక్‌లో దిగిన ఫొటోలు ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. మరోవైపు ఫ్యామిలీ స్టార్ టైటిల్ లుక్, గ్లింప్స్, టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. లైన్‌లో నిలబడి ఉల్లిపాయలు తేవడం.. టైంకు లేచి పిల్లలను రెడీ చేసి స్కూల్ పంపించడమనుకున్నావా.. సెటిల్‌మెంట్ అంటే..? అంటే అని అజయ్ ఘోష్ అంటుంటే.. భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఏ ఉల్లిపాయలు లైన్‌లో నిలబడి కొంటే వాడు మనిషి కాదా..పిల్లలను రెడీ చేస్తే వాడు మగాడు కాదా.. ఐరనే వంచాలా ఏంటీ.. కొబ్బరికాయ తేవడం మర్చిపోయా.. తలకాయ కొట్టేశా అంటూ గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండ మ్యాన్లీగా క్లాస్ లుక్‌లో చెబుతున్న మాస్ డైలాగ్స్ క్లాస్, మాస్ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి.






# డైలమాకు చెక్ పడినట్టే..

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి ధ్రువ నక్షత్రం: యుద్ధ కాండం గౌతమ్ వాసు దేవ్ మీనన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. వాయిదా పడుతూ వస్తోంది. రిలీజ్‌పై నెలకొన్న డైలామాకు ఇకనైనా చెక్‌పడుతుందా.. ? అని ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఓ ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ధ్రువ నక్షత్రం ఫైనల్‌గా ఏప్రిల్ 11న విడుదల కానుందని, దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే మూవీ లవర్స్ , అభిమానులకు పండగే అని చెప్పొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ధ్రువ నక్షత్రం పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్ హెలికాప్టర్ యాక్షన్ సీక్వెన్స్ కు సంబంధించిన లుక్‌తోపాటు పలు స్టిల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో గౌతమ్ మీనన్ గూస్‌బంప్స్ తెప్పించే స్టైలిష్ యాక్షన్ సీన్లను పెట్టాడని ఇప్పటివరకు రిలీజ్ చేసిన లుక్స్ చెబుతున్నాయి. విక్రమ్ సూట్‌కేస్ పట్టుకొని సూపర్ స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్న స్టిల్‌తోపాటు మెడలో స్కార్ఫ్, స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ వేసుకున్న విక్రమ్ చేతిలో పిస్తోల్ పట్టుకొని అగ్రెసివ్‌గా కనిపిస్తున్న లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతన్నుయి. ధ్రువ నక్షత్రం తమిళ, తెలుగు ట్రైలర్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ముంబై దాడులు జరిగినప్పుడు అక్కడికి ఎన్‌ఎస్‌జీ హెలికాప్టర్ రావడం బాగా ఆలస్యమైంది.. అంటూ సాగే డైలాగ్స్ సినిమా అతి ముఖ్యమైన మిషన్ నేపథ్యంలో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ మూవీలో ఐశ్వర్యారాజేశ్, సిమ్రాన్, రాధికా కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఒంద్రగ ఎంటర్‌టైన్‌మెంట్, కొండదువోంఎంటర్‌టైన్‌మెంట్, ఎస్కేప్ ఆర్టిస్ట్స్ మోషన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నాడు.

# దుల్కర్ సల్మాన్ రూట్‌లో మరో యాక్టర్




ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు కమల్ హాసన్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'థగ్ లైఫ్' మణిరత్నం దర్శకత్వంలో %ఖఎ%234 ప్రాజెక్టుగా వస్తోంది. ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, త్రిష, జయం రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా మొదట మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌ను కీ రోల్ కోసం తీసుకోగా.. డేట్స్ సర్దుబాటు కాని కారణంగా ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్టు అప్‌డేట్ కూడా అందించారు మేకర్స్. ఈ స్టార్ హీరో బాటలోనే మరో యాక్టర్ పయనించబోతున్నాడన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఇటీవలే సినిమా షూటింగ్‌ను సెర్బియాలో ప్లాన్ చేశారు. మణిరత్నంతోపాటు లీడ్ యాక్టర్లంతా అక్కడికి వెళ్లారు. అయితే కమల్ హాసన్ అందుబాటులో లేకపోవడంతో షూట్ రద్దయింది. తాజా గాసిప్ ప్రకారం డేట్స్ షెడ్యూల్ సెట్ అవకపోవడంతో జయం రవి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలని చూస్తున్నాడట. ఇది అధికారిక వార్త కాకున్నా.. ఒకవేళ ఇదే నిజమైతే కమల్ హాసన్ సినిమాకు మాత్రం భారీ నష్టమేనని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై మేకర్స ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.ఇప్పటికే మేకర్స్ ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, త్రిష, జయం రవి అండ్ మేకర్స్ టీంతో డిజైన్ చేసిన వీడియోను షేర్ చేయగా.. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ పాన్ ఇండియా చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. థగ్ లైఫ్ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ మూవీకి నేషనల్ అవార్డు విన్నర్, (ఆర్‌ఆర్‌ఆర్‌ఎడిటర్) శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కమల్ హాసన్ దీంతోపాటు శంకర్ డైరెక్షన్‌లో ఇండియన్ 2 చేస్తున్నాడని తెలిసిందే. మరోవైపు హెచ్ వినోథ్ దర్శకత్వంలో %ఖఎ%233లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సమర్పణలో హెూంబ్యానర్ రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్‌పై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# వేణు ఊడుగులకు డైరెక్టర్‌గా సూపర్ బ్రేక్..

**నీది నాది ఒకే కథకు ఆరేండ్లు**

టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్ డైరెక్టర్ల జాబితాలో ఒకరు వేణు ఊడుగుల తొలిసారి మెగాఫోన్ పట్టి డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన చిత్రం నీది నాది ఒకే కథ సామాజిక సమస్య నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు హీరోగా నటించగా.. సత్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. రూ.2.25 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.12 కోట్లకు పైగా వసూళ్లు చేసి శ్రీవిష్ణు కెరీర్‌లో వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచింది. ఈ చిత్రం విజయవంతంగా ఆరేండ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. నా మొదటి సినిమా విడుదలై ఆరేళ్లు అవుతోంది. నేను శ్రీవిష్ణు, కృష్ణ విజయ్, ప్రశాంతి ముళ్లపూడి, నారా రోహిత్‌కు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నా. ఈ సినిమాకి పనిచేసిన సాంకేతిక నిపుణులతోపాటు ఈ ప్రయాణంలో నాకు సహకరించిన నా కుటుంబ సభ్యులు, స్నేహితులకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను.. అని ట్వీట్ చేశాడు వేణు ఊడుగుల. కర్నూల్‌లో మధ్యతరగతి కుటుంబానికి చెందిన రుద్రరాజు సాగర్ డిగ్రీ ఫెయిలవుతూనే ఉంటాడు. తన కొడుకు ప్రతీసారి ఇలా ఫెయిలవడం టీచర్ అయిన తండ్రి దేవీ ప్రసాద్‌కు నచ్చదు. ఈ క్రమంలో సాగర్‌కు సత్నా టైటస్ పరిచయమవుతుంది. ఆ తర్వాత శ్రీవిష్ణులో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు పుస్తకాలు చదివించే ప్రయత్నం చేస్తుంది. అయితే ఎంత ప్రయత్నించినా తనకు మాతర్ చదువు సెట్ అవడం లేదని, నచ్చిన పని చేసుకుంటూ బతికేందుకు తాను ఎక్కువ ఇష్టపడుతున్నానని తండ్రిని ఒప్పించే ప్రయత్నం చేస్తుంటాడు శ్రీవిష్ణు. చివరగా హీరోహీరోయిన్లు ప్రేమలో పడటం.. హీరో తనకు నచ్చిన ఉద్యోగం (క్యాబ్ డ్రైవర్) చేస్తూ తండ్రిని ఒప్పిస్తాడు. తండ్రి చెప్పినట్టుగా చదువును కొనసాగించలేక, తనకు నచ్చిన పనిని చేయలేక ఇబ్బంది పడే యువకుడి కథను సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కరించిన తీరుకు ప్రేక్షకులు ఇంప్రెస్ అయ్యారు.






# మహానటి స్థానంలో ప్రియమణి..

అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మైదాన్. ఎప్పుడో రిలీజ్ కావాల్సిన సినిమా ఇది.. కానీ అనేక సార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల అజయ్ నటించిన షైతాన్ మూవీ సూపర్ హిట్‌గా నిలవడంతో మైదాన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ ఎట్టకేలకు ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సినిమాలో ప్రియమణి హీరోయిన్‌గా నటించింది.

ఫస్ట్ చాయిస్ ప్రియమణి కాదు

అయితే హీరోయిన్ పాత్రకు ముందుగా ప్రియమణిని అనుకోలేదట! ఈ విషయాన్ని డైరెక్టర్ అమిత్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించాడు. రహీం(హీరో పాత్ర పేరు) భార్యగా కీర్తి సురేశ్‌ను అనుకున్నాను. ఒకప్పుడు బొద్దుగా ఉండే ఆమె చాలా బరువు తగ్గిపోయి సన్నగా అయిపోయింది. అలా సన్నగా ఉంటే తను పాత్రకు సెట్టవదని మిగతావారి దగ్గరకు వెళ్లాను. అలా ఈ పాత్ర ప్రియమణిని వరించింది అని చెప్పుకొచ్చాడు.

బాక్సాఫీస్ ఫైట్

మైదాన్ రిలీజ్ రోజే అక్షయ్ కుమార్- టైగర్ ష్రాఫ్‌ల మల్టీస్టారర్ బడే మియా చోటే మియా రిలీజ్ కానుంది. మరి ఈ బాక్సాఫీస్ ఫైట్‌లో ఎవరు గెలుస్తారో చూడాలి! ఇదిలా ఉంటే కీర్తి సురేశ్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. తమిళ హిట్ మూవీ తేరి హిందీ రీమేక్ 'జాన్ బేబీ'లో నటించనుంది. ఈ చిత్రాన్ని అట్లీ నిర్మిస్తుండగా అతడి అసిస్టెంట్ కలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com